7-2-1992 శుక్రవారం 12 పేజీలు సంపుటి :63 సంచిక :6 విడిప్రతి : రు. 1.50 లు

Regd. No. H.N.L. 18

జమీన్ రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామానాయుడు

అసమ్మతి అదృశ్యం | నక్సలైట్ల అజ్ఞాతవాసం | సహకారంలో విజయం | మంత్రులలో వినయం | పిసిసిదే సమస్యంతా

ముఖ్యమంత్రికి మహర్దశ

రాష్ట్ర రాజకీయాలలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దన రెడ్డి తిరుగులేని శక్తిగా ఆవిర్భవించాడు. ఇటు ఢిల్లీలో, అటు హైదరాబాదులో వరుసగా జరుగుతున్న పరిణామాలు గమనిస్తె జనార్దనరెడ్డి అధికార వృక్షం ఎంతగా వ్రేళ్ళూనుకుంటున్నదో, ఎంతగా విస్తరిస్తున్నదో అర్థమై పోతుంది. రాష్ట్రంలో ఈ రోజు ముఖ్యమంత్రికి ఎదురులేదు. అసమ్మతి ఆనవాళ్ళు లేవు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి రాజస్థాన్ వెళ్లిపోయారు. ఆయన వర్గం, దిక్కుని కోల్పోయింది. డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి మౌన ముద్రదాల్చారు. ఆయన పేరు, ప్రస్తావన ఎక్కడా రావడం లేదు. బాధితులైన ఎమ్మెల్యేలు రావడం, పోవడం జరుగుతూనే వున్నా, లోలోపల మధనపడడమే తప్ప రాజశేఖర రెడ్డి బహిరంగ కార్యకలాపాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం లేదు. బలీయమైన ఈ రెండు పక్షాలూ బల ప్రదర్శనలకిది సమయం కాదని భావిస్తుండడంతో సాధారణ ఎమ్మెల్యేలెవరూ ముఖ్యమంత్రిని ఎదిరించి నిలవాలనే ఆలోచన సైతం చేయడం లేదు. చిత్తరంజన్ దాస్, గవర్నర్ సమక్షంలో చిన్న అలజడి సృష్టించినా తర్వాత క్షమాపణ చెప్పుకున్నారు. ఈ సంఘటన వీధిలో చొక్కా పట్టుకొని ఇంట్లో కాళ్ళు పట్టుకున్నట్లే కన్పించినప్పటికీ, ఏదో ఆవేశంతో ఎగరడం తప్ప, ముఖ్యమంత్రిని నిలదీసి తాము నిలబడగలిగిన స్థితిలో లేమని మంత్రులకు అర్థమైపోయింది. పై పెచ్చు ఈ తరహా రాజీనామా బ్లాక్‌మెయిలింగ్‌కు ఫుల్‌స్టాప్ పెట్టాలని ముఖ్యమంత్రి నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది. చిత్తరంజన్ దాస్ విషయంలోనే కఠినంగా వ్యవహరించమని ఆయన సన్నిహితులు ఒత్తిడి చేశారు. కాని దేనికైనా సమయం రావాలనే ఆలోచన జనార్దన రెడ్డిది.

హైదరాబాదు వార్తా కథనం

నక్సలైట్ల విషయంలో పోలీసులది పై చేయి కావడం ముఖ్యమంత్రి ప్రతిష్టను పెంచింది. తెలంగాణా జిల్లాలను 'విముక్తి' చేసి, దండకారణ్య సామ్రాజ్యం స్థాపించాలని కలలు కన్న నక్సలైట్లు అరణ్యంలో అజ్ఞాతవాసాలకు తరలి వెళ్ళిపోయారు. గ్రామాలలో అండ, ఆశ్రయం కల్పించడంతో పాటు తమ కార్యకలాపాలకు కేంద్ర బిందువులుగా వుండిన మిలిటెంట్లను పోలీసులు అణచివేశారు. సానుభూతి పరులు ముఖం చాటేసే పరిస్థితి కల్పించారు. దీనితో నక్సలైట్లకు గ్రామాలకు మధ్య లింక్ తెగిపోయింది. ఇన్‌ఫార్మర్లు, కొరియర్ల వ్యవస్థ విచ్ఛిన్నం కావడంతో వారు స్వేచ్ఛగా గ్రామాలకు వెళ్లలేకపోతున్నారు.

పోలీసుల దృష్టి ఇప్పుడు దళ నాయకులపైన, సెంట్రల్ ఆర్గనైజర్ల పైన పడింది. ఎన్‌కౌంటర్ల పట్ల ప్రజాభిప్రాయాన్ని సమీకరించడానికి నక్సలైట్లు చేసిన ప్రయత్నమూ విఫలమైంది. ప్రభాకర రెడ్డి, గులాం రసూల్ హత్యల పై సైతం ప్రజలు ఆశించినంతగా ప్రతిస్పందించలేదు. ఎన్‌కౌంటర్ల వార్తలు దినపత్రికలలో లోపలి పేజీలకు తరలిపోయాయి. పాఠకులు వాటిని పట్టించుకోవడం లేదు. ఈ పరిణామాలన్నీ ముఖ్యమంత్రికి ఎనలేని నైతిక స్థైర్యాన్ని సమకూర్చాయి. తనది పని చేసి

కొరవ 7 పేజీలో

పాక్ యుద్ధ భూతం పొంచి వుంది!

భారత సరిహద్దులలో పాకిస్తాన్ పిశాచి పొంచి వుంది. ఏ క్షణంలోనైనా, ఏ ఘడియలోనైనా సరిహద్దులలో సంఘర్షణకు మాటు వేసి వుంది. కాశ్మీర్ సమస్య ఆధారంగా సరిహద్దు రేఖ దాటి భారతదేశాన్ని చీకాకు పరచేందుకు పాకిస్తాన్ పెద్ద ఎత్తున కుట్ర పన్నుతున్నది. 5 తేది ఆ దేశ వ్యాప్తంగా జరిగిన నిరసన దినోత్సవం ఇందులో భాగమే. స్వయంగా ప్రధాని నవాజ్ షరీఫ్ పిలుపు నిచ్చిన హర్తాళ్ ఇది. ప్రతి పాక్ నగరంలో భారత వ్యతిరేక ప్రదర్శనలు జరిగాయి. ''భారత్‌ను



ఇండియాపైకి కాలు రువ్వుతున్న పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్

నాశనం చేయండి'' అనే నినాదాలు మార్మోగాయి. ఇంకొక ప్రక్క 11 తేది వేలాది మంది తీవ్రవాదులతో బహిరంగంగా వాస్తవాధీన రేఖను దాటడానికి కాశ్మీర్ విమోచనా ఫ్రంట్ నాయకుడు అమానుల్లా ఖాన్ ప్రయత్నిస్తున్నాడు. పాక్ ప్రభుత్వం స్వయంగా 5 వేల మంది ఆఫ్ఘన్ తీవ్రవాదులను దొంగచాటుగా భారత్‌లోకి పంపి, అరాచకం సృష్టింపచేయడానికి ప్రయత్నిస్తున్నది.

వీరందరూ సుశిక్షితులు; అత్యాధునిక ఆయుధాలు కల్గినవారు.

ఇటువంటి విద్రోహుల ద్వారా కాశ్మీర్, పంజాబ్‌లలో నరమేధం కొనసాగించి భారత ప్రభుత్వం పట్ల ప్రజలలో విశ్వాసం క్షీణించేట్టు చేయడం, రష్యా నుంచి విడిపోయిన రిపబ్లిక్‌లు, ఇరాన్ ఇరాక్ లిబియాలతో ఇస్లామిక్ ఫ్రంట్ ఏర్పరచి, వారందరినీ భారత్‌కు వ్యతిరేకం చేయడం, తన దగ్గర వున్న న్యూక్లియర్ బాంబుల ప్రయోగానికి అవసరమైన విమానాలు, మిస్సైల్స్ సమకూర్చుకోవడం పాకిస్తాన్ ఉద్దేశ్యం. ఇవన్నీ భారత్‌తో

ఈ వారం విశేషాలు

యుద్ధానికి సన్నద్ధ చర్యలే! ఆటంబాంబు నిర్మాణ ఆలోచన విరమించుకొనే వరకు ఆర్థిక, ఆయుధ సహాయం చేసేది లేదని అమెరికా ప్రకటించగానే ఒకటిన్నర బిలియన్ డాలర్లు కొన్నీ చెల్లించి, ఫ్రాన్స్ నుంచి 40 మిరేజ్ 2000 విమానాలు కొన్నారు. చైనా నుంచి 900 కిలో మీటర్ల దూరం పోగల క్షిపణులు సేకరించారు. వీటితో ఢిల్లీ బొంబాయి వంటి నగరాల పై ఆటంబాంబులు వేయగలరు.

పాకిస్తాన్‌లో పరిస్థితులు బాగా లేవు. సింధ్‌లో జాతుల వైరం రక్త పాతానికి దారితీస్తున్నది; పంజాబ్‌లో మాదక ద్రవ్యాల స్మగ్లర్లు తుపాకి రాజ్యం ప్రతిష్ఠించారు. బెనజీర్ భుట్టో స్నేహితురాలిని, పాక్ అధ్యక్షుడి అల్లుడు దారుణంగా చెరచిన సంఘటన ప్రభుత్వ మనుగడని ప్రమాదంలోకి నెట్టుతున్నది. పాక్ ప్రధాని స్వయంగా అవినీతి కుంభకోణాలలో చిక్కుకపోయారు. అధికారం కోసం పోరు జరుగుతున్నది. ఈ పరిస్థితులలో ఏదో ఒక రూపంగా ప్రజల దృష్టి మరల్చడం తప్పనిసరి. అందుకు ఒకే ఒక మార్గం భారత్‌తో యుద్ధం. 1971 నాటి వాతావరణాన్ని స్వదేశంలో సృష్టించ డానికి నవాజ్ షరీఫ్, సైన్యాధిపతి అసిఫ్ నవాజ్ జనూజ్ కలిసి ప్రయత్నిస్తున్నారు.

పాకిస్తాన్ దగ్గర ఫుట్‌బాల్ సైజు పై కల్గిన, 180 కిలోల బరువు తూగే రెండు న్యూక్లియర్ బాంబులు వున్నాయని అమెరికా నిపుణులు కనిపెట్టారు. కాని మన దగ్గర అవి లేవు. 900 కిలోమీటర్ల దూరాన్ని ఛేదించగల క్షిపణులు వారి వద్ద వున్నాయి. మనం అగ్ని, పృథ్వీలను పరీక్షించే దశలోనే వున్నాం. మన ప్రధానికి స్వదేశంలో సమస్యల పరిష్కారానికి సమయం చాలడం లేదు. ఈ పరిస్థితులను తనకనుకూలంగా మల్చుకోవడానికి ప్రయత్నిస్తున్నది పాకిస్తాన్. నేరుగా ఈ సాహసం ఇప్పటి కిప్పుడు చేయకపోయినా, భారత దేశంలో అశాంతి, అరాచకాల ప్రేరేపణకు వారు కటాధాయత్తిస్తున్నారు.

* * *

ఇజ్రాయిల్‌తో పూర్తి స్థాయి దౌత్య సంబంధాలు నెలకొల్పుటకు భారత ప్రభుత్వం నిర్ణయించింది. అదినెహ్రూ మొదలు రాజీవ్ వరకు అనుసరిస్తుండిన విధానానికి తిలోదకాలు ఇవ్వడమే ! కాలం, పరిస్థితులలో ఈ మార్పును బట్టి మార్పు అవసరమైందేమో ?

* * *

ఈ సంవత్సరం రిపబ్లిక్ దినోత్సవ సంతోష సందర్భంలో తెలుగు వారైన కవి కాళోజీ నారాయణ రావు, అతివాద నాయకులు కీ.శే. రావి నారాయణ రెడ్డి గారలను పద్మభూషణ్‌తోనూ; కవి సి. నారాయణ రెడ్డి, రంగస్థల నటుడు ఎ. ఆర్. కృష్ణ, స్వాతంత్ర్యయోధుడు, సేవాజీవి వావిలాల గోపాలకృష్ణయ్య, సినీ నటుడు కొంగర జగ్గయ్య గారలను పద్మభూషణ్‌లతోనూ; నాట్యాచార్యుడు నటరాజ రామకృష్ణ, గాయని శ్రీరంగం గోపాలరత్నం, సినీ దర్శకుడు కె. విశ్వనాథ్ పద్మశ్రీ తోనూ గౌరవింపబడ్డారు.

* * *

కర్ణాటక ముఖ్యమంత్రి బంగారప్ప ట్రబుల్లో పడ్డారు; అసమ్మతి ఉధృతికి తాళలేక పోతున్నారు. 6 మంది కేబినెట్ మంత్రులు రాజీనామా హెచ్చరిక చేయడంతో కేంద్ర నాయకులు కర్ణాటక

కొరవ 8 పేజీలో



కంగ్రాట్స్ కపిల్!

ఒకప్పుడు "కపిల్ డెవిల్" గా పిలువబడి, విదేశీ క్రికెట్ టీమ్‌లకు సింహస్వప్నంగా వుండిన కపిల్ దేవ్ నాలుగు వందల వికెట్లు పడగొట్టిన రెండవ క్రికెటర్‌గా చరిత్రకెక్కాడు. న్యూజీలాండ్‌కు చెందిన రిచర్డ్ హాడ్లీ మాత్రమే ఇప్పటి వరకు ఈ ఘనత సాధించి వున్నాడు. ఆస్ట్రేలియాలో ఇండియాకు జరిగిన ఓటమి పరాభవానికి ఉపశమనం ఇది. కంగ్రాట్స్ కపిల్!

సీల్డు కవరు బదులు సంపూర్ణ సమ్మతి – వేమారెడ్డికి సునాయాసంగా పదవి!

ఏ ఆధారంతో ఈ ధీమా ?

కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్ష అభ్యర్థిగా శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి నిర్ణయమైనారు. నిర్ణయమేకాదు, నిర్ణయపద్ధతి కూడా సముచితంగా వుంది. ముఖ్యమంత్రి నుండి ఆఖరు నిమిషంలో సీల్డు కవరు వస్తుందని, అభ్యర్థి పేరు అందులో, గుప్తమై వుంటుందని వూహించారు. జనార్దన రెడ్డి గారి వ్యవహార సరళి ఎప్పుడూ ఆ విధంగా వుండదు. తాననుకున్న పేరును– తననుఅడగలేదనే అసంతృప్తి తన ముఖ్యఅనుయాయులకు కలగకుండా – లాంఛనంగా అందరితో ప్రస్తావించి, ఆ పిమ్మట బయట పెడతారు.

ఈ సారి కొత్త మార్గాన్ని అనుసరించారు. తనని మనసులో మాట ఎవరి చెవిలోనైనా వూదినారో లేదో తెలియదు గాని, 5 తేది శాసన సభ్యులందరినీ సమావేశ పరచి, మంత్రి శ్రీ మాదాల జానకిరాం గారు కూడా హాజరయ్యేట్టు చేసి, అభ్యర్థి నిర్ణయ బాధ్యత భారాలు వాళ్ల నెత్తిన వేసి జరిపించారు. కాంగ్రెస్ సాంప్రదాయానికి, సంస్కృతికి అనుగుణంగానే వుంది ఈ మార్గం. అంతేకాదు ఇందులో శ్రీ యానాది రెడ్డికి చొరవ కల్పించడం విశేషం. వేమారెడ్డి గారి పేరుకు యానాదిరెడ్డి సంపూర్ణ సమ్మతిని తెలుపడం మరీమరీ విశేషం. కాలం మారుతుంటే అభిప్రాయాలు అనుబంధాలు వైఖరులు మారుపోతుంటాయి.

శృంగభంగం ఎవరికి?

కాలంలో, అధికారంలో వున్న ప్రభావం అంతా ఇంతకాదుగదా !

కాంగ్రెస్ పక్ష అభ్యర్థి వరకు సులభంగా సరళంగా వివాదరహితంగా జరిగిపోయింది. హర్షణీయమైన విషయం ఇది. కాని సెంట్రల్ బ్యాంకు ఎన్నికలలో



కాంగ్రెస్‌కు భంగపాటు తప్పదని తేగా నారసింహారెడ్డి, బ్యాంకి మాదేనని సామిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఏ ధీమాతో, ఏ ధైర్యంతో ప్రకటనలు చేయగలుగుతున్నారా అని ఒక సంశయం. ఇదొక బుకాయింపా? ఓటర్లను మధ్య పెట్టి ఎలక్షన్ ఎత్తుగడా? లేక అభ్యర్థి నిర్ణయం తర్వాత తమకు అనుకూలంగా తమ బలాన్ని పెంచే తూట్లు ఏమైనా వుంటాయనే వూహాగానమా ? అదీ కాకుంటే దక్షిణలు ప్రదక్షిణలతో బలం సంపాయించు కోగలమనే విశ్వాసమా? తమ బలం ఎరిగి, గెలువబోమనే సత్యం తెలిసీ వీరు బహిరంగంగా పత్రికా ప్రకటనలు వేస్తున్నారంటే ఏమను కోవాలి?

ఈ ప్రశ్నలకు నాకు సమాధానం దొరకడం లేదు. కాంగ్రెస్‌లో అసంతృప్త జీవులెవరైనా వున్నారా? కాంగ్రెస్‌లోని అధికార అభ్యర్థికి వ్యతిరేకం వేయాలనే తలంపు గల గ్రూపులు గాని, నాయకులు గాని ఎవరైనా వున్నారా? బెజవాడ సురేష్‌రెడ్డి పాల కాపరి పదవిని నిష్ప్రీతిగా పొందగలిగారు కాబట్టి, ఎం.పి. మాగుంట ముఖ్యమంత్రి అభిమతాన్ని అనుసరించే పోయేవారు కాబట్టి మేనకూరు వారికి ప్రతికూల ఆలోచనలు వుండకపోవచ్చు. శ్రీ గోపాల కృష్ణారెడ్డి వ్యక్తిత్వం గలవారు. స్వతంత్రంగా పోయేవారయ. సురేష్ రెడ్డికి

కొరవ 16 పేజీలో

జమీన్‌రైతు

బడ్జెట్ భయం

జ

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ రూపకల్పన జరుగుతున్నది. మహా ఘనత వహించిన మన్‌మోహన్ సింగ్ గారు ఎర్రకోట వంటి సౌత్ బ్లాక్ గదులలో కూర్చుని తొమ్మిది కోట్ల భారతీయుల ఆర్థిక జీవనాన్ని శాసించే ప్రయత్నంలో వున్నారు. బడ్జెట్ రూపకల్పన అనేది ఏటా జరిగే రొటీన్ కార్యక్రమం. సాధారణంగా బడ్జెట్ వస్తున్నదంటే సామాన్య ప్రజలు పెద్దగా పట్టించుకోరు. ఏవో కొన్ని రాయితీలు, కొన్ని పన్నుల వడ్డింపులతో బడ్జెట్‌లు వస్తూ, పోతూంటాయి. వాటి ప్రభావం నిత్య జీవితంపై పెద్దగా వుండదు. పన్నుల భారం చూసి ఒకటి రెండు రోజులు భయపడడం, బాధపడడం తర్వాత సర్దుక పోవడం అలవాటైపోయింది ప్రజలకు. కాని మన్మోహన్ సింగ్ సంస్కరణల కాఠిన్యాన్ని, నిర్దాక్షిణ్యతకు ఈ నాలుగు నెలల నుంచి చూస్తున్న వారికి ఆయన తయారు చేసే బడ్జెట్ ఎంత భయంకరంగా వుంటుందో నన్న భయంతో గుండె లవిసి పోతున్నాయి; గాభరా పుడుతున్నది.

అన్నిటికంటె ఆందోళన కల్గిస్తున్న విషయం వ్యవసాయాదాయం పై పన్ను వేయాలనే ప్రతిపాదన రైతును అశాంతి పాలు చేయడానికి, యాతన పెట్టడానికి తప్ప మరి దేనికీ పనికిరాని ప్రతిపాదన ఇది. వ్యవసాయంపై ఆదాయం ఎంతో నిర్ణయించడం ఎవరి తరమూ కాదు. ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్లు, గిట్టుబాటు ధరలు వంటి వాటి వల్ల ఎకరా వున్న రైతు, వంద ఎకరాలు కల్గిన రైతు కుటుంబమూ ఒకే పరిస్థితిలో వున్నారిప్పుడు. పూట గడవడమే కష్టమైన పరిస్థితిలో వున్న రైతాంగాన్ని చదువు, సంధ్యలేక; లెక్కా పక్కలు తెలియక అమాయకత్వంతో బ్రతికే రైతాంగాన్ని – తెలివి మీరిన ఆడిటర్ల చేతిలోకి, ఆదాయపు పన్ను శాఖ కబంధ హస్తాలలోకి నెట్టడమంటే – రైతును మానసికంగా హత్య చేయడం క్రిందే లెక్క. ఏ రైతూ తన ఆదాయమెంతో చెప్పలేడు. తన ఖర్చుకు లెక్క చూపలేడు. స్లాబ్ పద్ధతిలో పన్ను విధిస్తే పలురూపాలలో పంట నష్టం జరిగినప్పుడు రైతు పొలాలు అమ్మి కట్టవలసి వస్తుంది. వ్యవసాయరంగం ఛిన్నాభిన్నమైపోతుంది.

ఆదాయాన్ని పెంచడానికి ఆయన ఏ రూపంలో పన్నులు విధించబోతున్నాడో అర్థం కాక జనం సతమతమై పోతున్నారు. మన్‌మోహన్‌సింగ్ రాజకీయ వాది కాదు; కేవలం ఆర్థిక శాస్త్ర నిపుణుడు. శాస్త్రం ప్రకారం సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తే ఫలితాలు ప్రజాకంటకంగా వుంటాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుదలకు కఠిన నిర్ణయాలు అవసరమే కాని, వాటికి ఒక పరిమితి వుండాలి. ఒకే రోజు ప్రపంచాన్ని తలక్రిందుచేయజూస్తే జరిగేది వినాశనమే. ప్రజలు త్యాగాలకు సిద్ధం కావాలని ప్రధాని పిలుపునిచ్చారు. దాన్ని బట్టే అర్థం చేసుకోవచ్చు – బడ్జెట్ రూపకల్పన ఏ రూపంలో వుండబోయేది! ఖజానా నిల్వలు పెంచుకోవడానికి చర్యలు తీసుకోవాలే కాని, అవి సామాన్య ప్రజలను మరింత క్రుంగదీసేవి కాకూడదు.

గత నాలుగైదు నెలలుగా ఆర్థిక మంత్రి చేపట్టిన సంస్కరణ చర్యలేవీ సామాన్య జన శ్రేయస్సుకు ఉద్దేశించినవి కావు. పెద్ద పారిశ్రామికవేత్తలు మాత్రమే వాటివల్ల లాభపడుతున్నారు. ఎగుమతులు పెరిగితే దేశానికి అప్పుల సమస్య తీరుతుంది కాని, గ్రామాలలో వుండే పేదవాడి బ్రతుకులో ఏ మాత్రం మార్పు రాదు. పారిశ్రామిక ప్రగతి, ఎగుమతుల అభివృద్ధి వంటి వాటితోపాటు, కోట్ల సంఖ్యలో వున్న గ్రామీణ ప్రజల అభ్యున్నతినీ మనసులో పెట్టుకొనార్థిక విధానాలు రూపొందించ గలిగినపుడే ఏ సంస్కరణకైనా సమగ్రత చేకూరుతుంది. సమాజంలో ఒక వర్గాన్ని సంపన్నం చేసి, మరొక వర్గాన్ని దరిద్రం గోకి నెట్టే వి[illegible]నాలు అనుసరిస్తే దేశం సాధించేది ప్రగతి కాదు – వినాశనం. గ్రామాలతో, గ్రామీణ సమస్యలతో, రైతాంగం బ్రతుకుతో ఏ మాత్రం స[illegible]పర్కం [illegible] ఆర్థిక మంత్రి –తన చిత్తం వచ్చినట్లు ఆర్థిక విధానాలు, బడ్జెట్‌లు రూపొందించక[illegible]డా నివారించవలసిన బాధ్యత పార్లమెంట్ సభ్యులపై వుంది. ప్రజలు త్యాగాలు చేయడానికి సిద్ధంగానే వున్నారు; కాని, [illegible]ది ఎవరి మేలు కోసమో మాత్రం కాదు. మొత్తం సమాజం, దేశం సమస్థాయిలో లాభపడే పరిస్థితులలో మాత్రమే ప్రజలు ఆర్థిక సంస్కరణల కష్టాలను సంతోషంగా స్వీకరిస్తారు. మన్‌మోహన్ సింగ్ ఈ [illegible]యం [illegible]నసులో పెట్టుకోవాలి; ప్రజా ప్రతినిధులు ఈ వాస్తవం ఆయన [illegible]నసుకు తేవాలి!

జమీన్‌రైతు 6-2-1942

8 పేజీలు - అణా

చావో? బ్రతుకో?

30-1-42 సాయంకాలం నుండి 6గురు ముత్తుకూరు గేటు కల్లు గిడ్డంగి వద్ద తప్పతాగి వస్తూవుండిరి. లస్కరు పెద్దువద్ద నవకోటి చంగయ్య అనువారిని మిగిలిన 5గురు కొట్టి బురదలో త్రొక్కి చచ్చినాడని కాలోలు వెళ్ళుచుండిరి. దగ్గరమాచిన యానాది వాడతనిని బైటికి లాగివేశాడు. కాకుపల్లి నుండి బండి తోలుకువస్తూండిన తిరువూరు చెంచయ్య వారిలో బండమ్మ కొడుకు అంథోనిని పట్టుకొన్నాడు. ఒక మహమ్మదీయుని కొట్టివస్తున్నామని [illegible]ప్పి అతడు తప్పుకొని వెళ్ళినాడు. చెంచయ్య తిరిగి వస్తుండగా నవకోటి చంగయ్య పడివుండగా చూచి, నోటిలో నీళ్ళు పోసి కాపాడుచుండెను. ఇంతలో చంగయ్య బంధువులు వచ్చి అతనిని ఆస్పత్రికి కొనిపోయిరి. కొట్టినవారు అరిగెల నరసింహం, మేకల అంది, వాటంబేటి పోలయ్య, దామవరపు పూశయ్య, బండమ్మ కొడుకు అంథోని అంటున్నారు. వీరిలో కొందరు మిసాల అంతర్థానం కేసులో ముద్దాయిలుగా నున్నారు. చంగయ్య ఇప్పుడు అపాయస్థితిలోనున్నాడు.

అర్బన్ బ్యాంక్

గంధ్రకోట సంజీవరావుగారు అధ్యక్షులుగాను, వేగూరు వెంకటప్పయ్య గారు కార్యదర్శిగాను ఎన్నుకొన్నారు. అంటె బ్యాంకువార్పులు. యం.యస్. నరసింహారావు ,కాకుటూరు నరసింహారావుగారలు మాత్రం రాలేదని సంతోషమా వారిది. టీచరుగా వున్నాడు గాన వెంకటప్పయ్యగారు కూడా ఉండ కూడదనే నా అభిక్షా

50 ఏళ్ల క్రితం ఈ వారం

వేణునాదం

పన్నపురెడ్డి కృష్ణారెడ్డిగారి నూత్న గృహప్రవేశ మహోత్సవంలో మహా లింగంగారి పిల్లన గ్రోవి బాగాపాడింది. రసజ్ఞులు గానామృతాన్ని గ్రోలారు. వేణువేగాడు జంత్రమంతా అవ్యక్త మధురం. ఎంత ప్రవీణుడైనా సామాన్యులను సంతృప్తిపరచలేడు. అలాంటప్పుడు జంత్రం కంటె గాత్రమైతేనే పల్లెటూరోళ్ళకు బాగుం టుందిగదా అంటా.

మన్నేపల్లి రావు స్మారకం

పత్రికాధిపతి దివంగత మన్నేపల్లి రామకృష్ణారావు గారి చిరస్మరణార్థం వారిపేరుతో 2వేలు ఎండోమెంటు ఏర్పరుచుటకు కమిటీ ఏర్పడ్డది. ఎల్లరు దీనికి సాయపడ ప్రార్థన.

జిల్లా కాంగ్రెస్

అబ్బా అమ్మా లేదు యిక్కడ. కోదండయ్య నాయుడిగారం వదులుకొన్నాను. పాత ప్రెసిడెంట్ గారు చార్జీ తీసుకోవచ్చునంటాడు. పాత ప్రెసిడెంటు పెరుమాళ్ళయ్య నేను రిజైన్ అవుతాను వాకొద్దుబాబు అని జిల్లా నెల్లూరు. తాలూకా కందుకూరు మాంతి నలదలుపూరులో అనారోగ్య సింహాసనం మీద పటపత్రశాయియై పండుకొని ఆనందపరవశంలో కలవ రిస్తున్నారు. కోదండయ్య ! అదన్నా బాన్నా నహీ! కమిటీని పిలిచి ప్రెసిడెంట్ ఎన్నిక జరిపేదాక నీ బాధ్యత తప్పదు. వెంటనే తేది నిర్ణయించు.

బజారు ధరలు

బంగారం సవర 1కి 33-8-6
మొలగొలకులు ధాన్యం
పాతవి పుట్టి 1కి 84-0-0
కొత్తవి పుట్టి 1కి 65-0-0

ఇళ్ల పన్నులు పెంచవద్దు !


పేద ప్రజలకు ఇచ్చే బియ్యం ధరను రెండు రూపాయల నుంచి రు. 3.50 లకు పెంచింది రాష్ట్ర ప్రభుత్వం తమకు నష్టదాయకమైనప్పటికీ, ఈ పథకం వల్ల రాష్ట్ర ఖజానాపై పడుతున్న అపరిమిత భారం విషయం తెలుసుగనుక ప్రజలు ఈ హెచ్చింపును సహృదయంతో స్వీకరించారు. ప్రతిపక్షాలు అల్లరి చేయచూసినా ప్రజలు అందుకు సహకరించలేదు. అయితే వెంటనే మునిసిపాలిటీలలో ఇళ్లకు పన్నులు పెంచేశారు. ఈ నిర్ణయాన్ని మాత్రం ప్రజలు హర్షించలేకున్నారు. ఒక్కసారిగా అంత పన్ను వేయడం అన్యాయం. ఒక వైపు వస్తువుల ధరలు పెంచి, ఇంకో వైపు పన్నులూ పెంచితే ప్రజలేమి కావాలి? టౌన్‌లలో జన జీవితం ఇప్పటికే దుర్భరమైపోయింది. ఇంకా పన్నుల భారం మోసే పరిస్థితి లేదు. రాజకీయంగా కూడా ముఖ్యమంత్రికిది క్షేమం కాదు. మునిసిపల్ ఎన్నికలు జరుగుతున్న సమయంలో పన్నులు పెంపు చేయడం ప్రమాదకరం. ఒక్కసారిగా పన్నులు పెంచకుండా, క్రమంగా పెంచాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నాను.

– జె. పోలిరెడ్డి
[illegible]

నేతాజి ఇప్పుడు కన్పించాడా ?

నేతాజీ సుభాష్ చంద్రబోసుకు 'భారతరత్న' ప్రకటించడం ద్వారా జరిగిన అవమానాన్ని మీ సణుగుడు శీర్షికలో సముచిత రీతిలో వ్యక్తం చేశారు. 1954 లో ప్రవేశ పెట్టిన ఈ అవార్డు ఈ 37 ఏళ్ళలో 29 మందికి ఇచ్చారు. అంటే సుభాస్ బోస్ దేశానికి చేసిన సేవ మన నేతలకు 37 ఏళ్ల తర్వాత గుర్తుకు వచ్చిందన్నమాట. ఆ మహా నాయకుడికి ఇంత కంటే అవమానం, అపచారం ఇంకొకటి వుండదు. భారతరత్న అవార్డును స్వీకరించి ఆయను [illegible] పరచడం తమకు ఇష్టం లేదని [illegible] నేతాజీ అల్లుడు డాక్టర్ శిశిర బోస్ [illegible] పని చేశారు. నేతాజీని అవమానించ[illegible] డమంటే జాతినే అవమానించడం.

– జై. శ్రీనివాసులు రెడ్డి
కోవూరు



చెత్త తొట్లు కావాలి

నెల్లూరు టౌన్‌లోని ప్రకాష్ నగర్, శివాజీ నగర్ రెండింటినీ కలుపుతున్న వీధిలోను; శివాజీ నగర్ నుండి [illegible] చెత్త వేయడానికి [illegible] చెత్త వేసిరేస్తున్నారు చుట్టు ప్రక్కల వారు. దానిని శుభ్రం చేయడానికి మునిసిపల్ సిబ్బంది నెలకొకసారి కూడా రావడం లేదు. వీధుల్లో నడవడమే ఇబ్బందిగా [illegible] కమీషనర్ గారు కరుణించి, తక్షణం మా వీధులలో చెత్త తొట్లు పెట్టించి, వారానికొకసారైనా వాటిని శుభ్రం చేసే ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను.

–రాజారావు
నెల్లూరు

రైల్వే స్టేషన్ కు టౌన్ బస్‌లు

నెల్లూరు రైల్వే స్టేషన్‌కు టౌన్ బస్‌లు [illegible] ఎక్స్‌ప్రెస్, [illegible] [illegible] 8 [illegible]

ఇంత చిన్న సమస్యకు అంత పెద్ద రచ్చా?

స్మశానం కోసం కీచులాట!

తగువెళ్ళిస్తుంది ఊ.గ.ంటేవరా అంటే 'కీచు. ఎక్కే ముంతా' అన్నట్లుంది క్రైస్తవ స్మశానం పై జరుగుతున్న అగం. అయోధ్య రామాలయాలు, భాగ్యనగరం పాత బస్తీ పూజార్లు, బిజెపి, ముస్లిం లీగ్ వంటి మత ఛాందస పార్టీలు తమ స్వార్థం కోసం చేస్తున్న విష ప్రచారాలు. నీచపు కుయుక్తుల దుష్ఫలితాలు ప్రజల మానసాలను ఎంతగా కలుషితం చేస్తున్నాయో, ప్రజల ఆలోచలను ఎంత సంకుచితమైన పరిధికి పరిమితం చేస్తున్నాయో, తెలుసుకోవడానికి ఇది ఒక నిదర్శనం.

నెల్లూరులో క్రైస్తవులకు సరైన స్మశానం లేదు. కపాడిపాళెం ప్రక్కన వున్న పురాతన స్మశానం క్రిక్కిరిసి పోయింది. అక్కడ కొత్త శవాన్ని పూడ్చడా ~నికి సందులేదు. సాధారణంగా క్రైస్తవుల స్మశానాలలో విలక్షణత వుంటుంది. విశాలమైన ప్రదేశం, ఎత్తుగా పెరిగిన చెట్లు, పరిశుభ్ర వాతావరణంతో ఒక విధమైన నిర్మలత్వాన్ని; మనసును శూన్యపరచే భావాన్ని ప్రేరేపిస్తాయి వారి స్మశానాలు. కాని జరుగు వల్ల, సరైన నిర్వహణలేనందువల్ల కపాడిపాళెం స్మశానంలో ఈ ఛాయలు కూడా కన్పించవు. పైగా అది ఆరుబయలు పాయిఖానాగా కూడా మారిపోయింది. పెరిగే జనాభాకు, అవసరాలకు అనుగుణంగా తమకు మరొక స్మశాన స్థలం కేటాయించమని క్రైస్తవులు చాలా కాలం నుంచి కోరుతున్నారు. చాలా

సింహపురి

కాలం అంటే, ఏడాది, రెండేళ్ళు కాదు; రెండు మూడు దశాబ్దాలు. అయినా వారి కోరిక కోరికగానే వుండిపోయింది. కలెక్టర్ కె. రాజా అప్పుడు వారికి పెన్న వద్దన కొంత స్థలం కేటాయించారు. సంతపేట ఆంజనేయ స్వామి దేవాలయం వీధి చివర వున్న పెన్న రేవు దగ్గర, పినాకిని పార్కును అనుకుని వుంది ఈ స్థలం. కలెక్టర్ కేటాయింపుపై మునిసిపల్ కౌన్సిల్ ఆమోదానికి వచ్చింది. ఆ స్థలం కేటాయించడానికి వీలు లేదనిఒకరు, కేటాయించిన స్థలం ఇచ్చి తీరాలని ఇ.....కరు — జుట్లు జుట్లు పట్టుకుంటున్నా...

3 తేది మునిసిపల్ సమావేశం లోని రెండు పక్షాల మధ్య హోరాహోరి యుద్ధం జరిగింది. దాదాపు వెయ్యి మంది క్రైస్తవులు సమావేశ మందిరంలోకి ప్రవేశించి, పట్టు బట్టి, కౌన్సిలర్ల పత్రిడి చేసి, తీర్మానాన్ని ఆమోదింపచేశారు. మునిసిపల్ ఛైర్మన్ శ్రీ టి. రమేష్ రెడ్డి కొంచెం సమయోచితంగా ప్రవర్తించి, ఆ అంశాన్ని వాయిదా వేసి వుంటే, ఆవేశాలు పెరిగి వుండేవి కావు. ఆ తర్వాత ఇరు పక్షాలనూ సమావేశపరిచి, శాంతింప చేసి, సమస్యను పరిష్కరించి వుండవచ్చు. కానీ కౌన్సిల్‌లో తీర్మానం ఆమోదమైపోయె సరికి రెండో పక్షం ధర్నాలు, రాస్తారోకోలు, రాళ్లు విసరడాలతో రచ్చ చేస్తున్నది; ఆందోళనకు దిగుతున్నది.

వీరి వాదంలో సగం అర్థ రహితమన్నది వాస్తవం. ఈ స్థలం కేటాయిస్తే, తమ దేవాలయాల మీదుగా శవాలు మోసుక పోతారని వీరు

కొరవ 8 పేజిలో

సణుగుడు

ఎందుకీ సహకార సంస్థలు

సహకార సంస్థల ఎన్నికలకై జరుగుతున్న రాద్ధాంతం చూస్తే విచారం కల్గుతున్నది. అసలు సహకార సంస్థలు, వాటికి ఎన్నికలు అవసరమా అన్పిస్తుంది! సహకార సంస్థలలో సహకారం అనేది నేతి బీరకాయలో నెయ్యితో సమానం. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఒక్క సంస్థలోనూ సహకారం అన్న పదానికి అర్థము, ప్రాధాన్యత, విలువ కన్పించదు. అయితే రాజకీయం వుంటుంది; లేకుంటే అధికారుల పెత్తనం ఉంటుంది. గ్రామస్థాయి పరపతి సంఘాల విషయమే తీసుకోండి. ఏ ఎన్నికైన అధ్యక్షుడైనా సహకార సిద్ధాంతం ప్రకారం తన సంస్థను నడపగలడా? ప్రతి చిన్న పనికి అధికారుల అనుమతి తీసుకోవాలి! రూపాయి అప్పు ఇవ్వాలంటే పర్మిషన్ కావాలి. పర్మిషన్ వచ్చినా తన సంస్థలో పైసా వుండదు. బ్యాంకులకు పరుగులు పెట్టాలి. వాణిజ్య బ్యాంకులది ఒక పద్ధతి. ఆ బ్యాంకు మేనేజర్ దయాదాక్షిణ్యాలపై, ఆ బ్యాంకు క్రెడిట్ పాలసీలపై ఆధారపడి వుంటుంది వారు మొండిచేయి చూపితే అంతే సంగతులు. కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ అయితే మరీ ఘోరం. అదొక పాపాల పుట్ట. ప్రతి రూపాయికి కమీషన్ చెల్లించనిదే అప్పు పుట్టదు. పైగా సవాలక్ష రాజకీయాలు. ఛైర్మన్ వర్గమైతే ఒక రకం. ఆ సొసైటీ లిమిట్స్ ఒక రకం. ఛైర్మన్ వ్యతిరేకమైతే అన్నీ కోతలే. నోరులేని వారికి ఏ వర్గమైనా ఇబ్బందే! ఒక్కొక్కసారి ఛైర్మన్ కనికరించి నా.జి.యం.కరుణించరు. మార్వాడి అంగడికి పోయి అప్పుకు ప్రాధేయపడినట్లే

డోలేంద్ర

వుంటుంది కాని సహకార సంస్థ నేతగా అప్పు తీసు కోవడం ఒక హక్కుగా వుండదు పరిస్థితి !

అప్పు ఎవరికివ్వాలి, ఎంత ఇవ్వాలి ఏఏ పథకాలకు ఇవ్వాలి అన్న విచక్షణ అధ్యక్షుడిది కాదు. ఎవరో, ఎక్కడో కూర్చొని ఏదో ఆలోచన చేసి అన్నీ నిర్ణయించివేస్తారు. వాటి ప్రకారం అధ్యక్షులు నడచుకోవాలి. ఇన్ని ట్రాక్టర్లు ఇన్ని క్రాపు లోన్లు, ఇన్ని ఎద్దులబండ్లు

కొరవ 8 పేజిలో

మిరపవైరస్‌కు మందు లేదు: మంచి నారు ఎన్నికే మార్గం!

(నెల్లూరు మంచి నిమ్మపరిశోధనా స్థానంలో పనిచేస్తున్న డాక్టర్ ఎస్. ఈశ్వరరెడ్డి వైరసకు గురియైన మిరప ప్రాంతాలన్నిటిని సందర్శించిన బృందంలో తిరిగారు. వైరస్ వ్యాధి స్వభావం, కారణాలు, నివారణ మార్గాల పైక్రింద వివరిస్తున్నారు. —సం.)

నిన్నటి వరకు జిల్లా రైతులు అధిక వర్షాలకు అతలాకుతలమైతే నేడు మెట్ట ప్రాంతాల్లో, ప్రత్యేకించి మిరపరైతులు నివారణ లేని సమస్యతో కుమిలి పోతున్నారు.

మన రాష్ట్రంలో రెండు లక్షల హెక్టారుల్లో మిరపను సాగుచేస్తున్నారు. దాదాపు రెండున్నర లక్షల టన్నుల ఎండు మిరపకాయలను ఉత్పత్తి చేస్తున్నారు. నెల్లూరు జిల్లాలో దాదాపు నలభై వేల ఎకరాల్లో మిరపను సాగుచేస్తున్నారు. గత కొద్ది సంవత్సరాలుగా మిరపసాగు లాభసాటిగా ఉండడంతో ఎక్కువ మంది రైతులు మిరపను సాగుచేయడం మొదలుపెట్టారు. పడమర పల్లెల్లో ఎకరాకి 12 నుంచి 15 వేల రూపాయలు మిరప సాగుకు ఖర్చు పెడుతున్నారంటే, వారు మిరపను ఎంత శ్రద్ధగా, జాగ్రత్తగా పండిస్తున్నారో ఊహించుకోవచ్చు. వారి నికర ఆదాయం ఎంత వుండగలదో అంచనా వేయవచ్చు.

ఐతేమున్నెన్నడూ లేని విధంగా ఈసంవత్సరం ప్రస్తుత సీజనులో మిరప తోటలకు వైరస్ తెగులు వ్యాపించింది. ఈ తెగులు సోకిన మొక్కల్లో ఎదుగుదల అకస్మాత్తుగా ఆగిపోతుంది. అందువల్ల మొక్కలు గిడసబారుతాయి. ఆకులు పసుపు రంగుకు తిరుగుతాయి. అంతేగాక, ఆకులు చిన్నవిగావుండి చెట్టు ముడుచుకొని పోతుంది. కొత్తగాపూత, పిందె పట్టక, వున్న పూత కూడా రాలిపోయి మెల్లగా మొక్కలు చనిపోతాయి.

తిరుపతి, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, అసోసియేట్ డైరక్టరు డాక్టరు వెంకటేశ్వర రెడ్డి గారి ఆధ్వర్యంలో పలురంగాలలో నిష్ణాతులైన శాస్త్ర వేత్తల బృందం వైరస్ తెగులు తగిలిన మిరపతోటలను పరిశీలించి. ఈ తెగులు నెల్లూరు జిల్లాలో మునుపెన్నడూ లేనంత ఉధృతంగా వున్నట్లు కనుగొన్నారు. రెండు, మూడు రకాల వైరస్‌లు -అంటే పొటాటో వైరస్ టొమాటో స్పాటెడ్ వైరసు, కుకుంబరు మొసాయిక్ వైరస్‌లు మిరప మొక్కలను ఆశించినట్లుగా గమనించారు. ఇంత తీవ్రంగా సోకిన వైరస్ తెగులు వల్ల జిల్లాలో మిరప పంట దిగుబడి ఇరవై ఐదు నుంచి ఏభై శాతం వరకు తగ్గవచ్చు. తీవ్ర

డాక్టర్ సిద్దారెడ్డి ఈశ్వరరెడ్డి

సమస్యగా మారిన ఈ వైరస్ తెగులును అరికట్టేందుకు మందులు ఏమీ లేవు. నివారించేందుకు వీలు లేని ఈ వైరసు ఇంకా వ్యాప్తి కాకుండా అరికట్టడమే శరణ్యం. వైరస్‌లు, పేను బంక పురుగులు, ఆకు ముడత కలిగించే పురుగుల ద్వారా ఒక మొక్కనుంచి మరో మొక్కకు వ్యాపిస్తాయి. అందువల్ల పురుగును అరికట్టేందుకు మోనో క్రోటోఫాస్ మందును ఒకటిన్నర మిల్లీలీటరు మందును, ఒక లీటరు నీటిలో కలిపి మొక్కల మీద పిచికారి చేయాలి అంతేగాక, వైరస్ సోకిన మిరప మొక్కలను గమనించి పెరికి వేయాలి. కలుపు మొక్కలు కూడా వైరస్ వ్యాప్తికి దోహదం చేస్తాయి. కనుక వాటిని గూడా నిర్మూలించాలి.

మాశాస్త్రవేత్తలబృందం మిరప తోటల పరిశీలనకు వెళ్ళినపుడు ఒక ముఖ్య విషయాన్ని గమనించాము. చాలా మంది రైతులు మిరప నారును పక్క జిల్లాలనుంచి కొనుక్కొని వచ్చి తమ తోటలలో నాటుకున్నారు. ఆ నారు నాణ్యత లేని విత్తనం నుంచి పెంచబడింది. వీరు కోరుకున్న రకం కూడా కాదు. ఏదో రకం పేరు చెప్పి ఇంకేదో రకం ఇచ్చారు. ఇక్కడ రైతులు, తాము నాణ్యమైన అధిక దిగుబడినిచ్చే నారును పొందగలిగామని సంతృప్తితో దాన్ని శ్రమ పడి ఇంత దూరం తీసుకొచ్చి నష్టానికి గురియైనారు. ఇది ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే వైరస్ తెగులు విత్తనం ద్వారా వ్యాప్తి చెందవచ్చు. కనుక వచ్చే సీజనుకైనా వైరస్ సోకని మొక్కల నుంచి వచ్చిన విత్తనపు నారును మాత్రమే రైతులు నాటుకోవాలి అని హెచ్చరించేందుకు మాత్రమే. మిరప నారు పెంచి తోటి రైతులకు అమ్మే రైతులు కూడా ఖచ్చితంగా వైరసు సోకని మొక్కల విత్తనాన్ని మాత్రమే ఉపయోగించాలి.

మిరప పంటకు వైరసు సోకకుండా జాగ్రత్త పడగలమే గాని, ప్రస్తుతం వున్న సాంకేతిక పరిజ్ఞానంతో ఒక సారి వైరసు బారిన పడిన మొక్కలను కాపాడలేము. అందువలన, వైరసును కొంత వరకైనా తట్టుకోగలిగే ఎల్.సి.ఎ. 305, ఎల్.సి.ఎ. 235, జి 4 రకాలను సాగుచేయడం, వైరసును వ్యాప్తి చేసే పురుగులను రసాయనిక పదార్థాలను చల్లడం ద్వారా అరికట్టడం, వైరసు సోకని మొక్కల నుంచి వచ్చిన విత్తనపు నారును వాడడం, వైరస్ సోకిన మొక్కలను పెరికి నిర్మూలించడం అవసరమని మిరప రైతులు గమనించాలి.

నెల్లూరీయుడు అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతులు సంపాదించిన ఇక్రిసాట్ వైరాలజిస్టు డాక్టరు దొడ్ల వీరరాఘవ రెడ్డి గారు మిరప రైతులకు వైరస్ విషయంలో సాంకేతిక సహకారాన్ని అందించవచ్చు గదా !

గతవారం ప్రకటింపబడ్డ పిశుపాటి విశ్వేశ్వర శాస్త్రి వ్యాసకర్త డాక్టర్ ఉడాలి నరసింహశాస్త్రి గారు గమనించ కోరుతాము
—సం.



జనవరి 26 తేది నెల్లూరు పోలీస్ పెరేడ్ గ్రౌండులో పోలీస్ విన్యాసాన్ని తిలకిస్తున్న జిల్లా కలెక్టర్ కె. రాజా. పార్లమెంటు సభ్యురాలు కుమారి కె. వర్మశ్రీ నుండి సన్మానమందు కుంటున్న రంగస్థల నటులు గాదేపల్లి రామయ్య, పొన్నాల రామసుబ్బారెడ్డి

అసలు ఆయిల్ పామ్ సాగుకు నెల్లూరు నేలలు అనువైనవా?

వ్యవసాయ శాఖ – నెల్లూరు అంటూ ఒక కాగితం వచ్చింది. సంతకంగాని, ముద్రగాని ఏమీ లేదు. జె.డి.ఎ. కార్యాలయం నుండి వచ్చిందో, ఎ.డి.ఎ. ఆఫీసు నుండి వచ్చిందో తెలియదు. ఏ రైనా వ్యవసాయ శాఖ గదా అనుకోవడానికి దాఖలా ఏముంది ? వ్యవసాయ శాఖ అబందరకు ఇదీ ఒక నిదర్శనం.

అసలు విషయమే మిటంటే నెల్లూరు జిల్లాలో ఆయిల్ పామ్ మొక్కలు సాగు చేయడానికి ప్రభుత్వంతో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ద్వారా ఋణ సౌకర్యం ఏర్పాటు చేసిందట. ఆసౌకర్యాన్ని "వినియోగించుకో వలసిందిగా కోరడమైనది" అనేది సారాంశం. ఈ మొక్కల పెంపకానికి నాలుగు సంవత్సరాలలో సంవత్సరానికి ఇంతని కేటాయింపుతో హెక్టారు సాగుకు మొత్తం రూ. 25,000 లు అప్పులిస్తారట. భూమి చదును, గుంటల త్రవ్వకం, మొక్కల కొనుగోలు రసాయనిక ఎరువులు, అంతర్ కృషి, నీటి సౌకర్యం, చెట్ల మధ్య వేరే పైర్ల సాగు, – ఈ కార్యకలాపాలకు మొదటి సంవత్సరం రూ. 7900, రెండవ సంవత్సరం రూ. 4550, మూడవ సంవత్సరం రూ. 5800, నాల్గవ సంవత్సరం రూ. 6800 - మొత్తం రూ. 25,000 లు ఋణం లభిస్తుందట. ఆయిల్ పామ్ మొక్క ఖరీదు 25 రూపాయలైతే సబ్సిడీ పోను రైతుకు రూ. 6.25 లకే లభిస్తుంది. హెక్టారుకు 143 మొక్కలు పడుతాయట.

వ్యవసాయ శాఖ వారి ఈ ప్రకటన చూస్తే గుర్రం ముందు బండి పెడుతున్నారనిపిస్తుంది. నెల్లూరు జిల్లాలోని భూములు ఆయిల్ పామ్‌కు అనువైనవా లేదా ఏఏ మండలాలలో ఎటువంటి భూములు అనుకూలం, సాగు పద్ధతులు, కాపు వచ్చే సరికి మార్కెట్ సౌకర్యం వుంటుందా అనే వివరమే తెలియజేయకుండా, సాగు పద్ధతులు తదితర వివరాలను తెలియజేయకుండా ఎత్తుకుంటూనే ఋణసదుపాయన్ని గూర్చి ఎకటించడం వ్యవసాయశాఖ చేయదగిన పని కాదు. ఆ వివరాల తోటి ఋణ సౌకర్యాన్ని కూడా ప్రకటించి వుంటే రైతులకు మార్గదర్శకంగా, ప్రయోజనకరంగా వుండేది.

జిల్లా వార్తలు

వెంకటా చలం మండలం సర్వేపల్లిలోని తన తోటలో నెల్లూరు శాసన సభ్యుడు శ్రీ జె.కె. రెడ్డి ఆయిల్ పామ్ సాగుకు నాంది పలికారు. కలెక్టర్ కె. రాజా చేత మొక్క నాటించారు. సుమారు 30 ఎకరాలలో ఆయిల్‌పామ్ సాగు చేస్తారట. జిల్లాలో మరెక్కడా ఆయిల్ పామ్ సాగు ప్రారంభమైనట్లు వినలేదు.

ఆయిల్ పామ్ సాగు వ్యయ ప్రయాసలతో కూడిన పని. నెల్లూరు నేలలు అనుకూలమై కష్ట పడి చెట్లను పెంచగలిగితే మంచి ఆదాయమే. ఏ ఇతర తోట పైరులోనూ రాని రాబడి ఇందులో వస్తుంది. కాని వేలు లక్షలు ఖర్చు పెట్టి నాలుగేళ్ళు శ్రమపడిన తర్వాత అవి విఫలమైతే రైతు కుప్పకూలిపోతాడు. అందువల్ల వ్యవసాయ శాఖ వారు ఆయిల్ పామ్ సాగుకు నెల్లూరు జిల్లా అనుకూలమైనదా కాదా అనేది సమగ్ర పరిశోధన తర్వాత తేల్చి చెప్పాలి. అనుకూలమైతే ఆ ప్రాంతాలను గుర్తించి ప్రకటించాలి. ఆ పిమ్మట రైతులు సాగుకు పూనుకోవడం శ్రేయస్కరం.

కావలి పందుల బెడద

కావలి టౌన్ పందులకు, కోతులకు, ఈగలకు, దోమలకు నిలయంగా మారిపోయింది. వాటికి తోడు మిగిలిన స్థలంలోనే పౌరులకు నివాసం! పందులకి మరీ విచ్చలవిడి. ఏ వీధిలో చూసినా వాటి పెంట కంపుతో ముక్కులు పగిలిపోతున్నాయి. వీధులు చిమ్మడం, చెత్త ఎత్తడం తమ డ్యూటీలో భాగమని సంగతి మునిసిపాలిటీ మరిచి పోయినందువల్ల, చెత్త కుప్పల్లోని చెత్తను పందులు చెల్లాచెదురు చేసి వీధులంతా పరచి పెడుతున్నాయి. వాటినాశ్రయించి ఈగలు, దోమలు లక్షలు, కోట్ల సంఖ్యలో పెరిగిపోతున్నాయి. టైఫాయిడ్, మలేరియా, పచ్చకామెర్ల రోగాలు పెరిగిపోతున్నాయి. కొన్ని ప్రాంతాలలో కోతుల బాధ జాస్తిగా వుంది. వీటన్నింటితో ప్రజలు నరక యాతన అనుభవిస్తున్నా పట్టించుకొనే వారు లేరు. పౌరులు తమను తాము తిట్టుకోవలసిందే !

కొరప 7 పేజిలో

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి 9 తేది ఉదయం నుంచి 10 తేది సాయంత్రం వరకూ సింహపురి పర్యటన జరుపబోతున్నారు. 9 తేది నెల్లూరు జిల్లాలో కార్యక్రమాలు ; రాత్రికి వారా రులో మకాం. 10 తేది ఉదయగిరిలో జానకిరాం గారి అతిథి సత్కారాల స్వీకరణ. ఆ సాయంత్రం హెలికాప్టర్‌లో నర్రవాడ నుంచే హైదరాబాద్ వెళ్ళి పోతారు.

మంత్రుల ముట్టడి

9 తేది నెల్లూరులో మంత్రుల ముట్టడి జరుగబోతుంది. ఒంగోలు ఎమ్పీ శ్రీ మాగుంట సుబ్బరామ రెడ్డి కుమారుని కళ్యాణ మహోత్సవానికి హాజరయ్యేందుకు రాబోతున్న కేంద్ర, రాష్ట్ర, పొరుగు రాష్ట్ర మంత్రుల సంఖ్య కనీసవీ ఎరుగనిదిగా వుండబోతుంది – సాక్షాత్తు నంబర్ టు నాయకుడు శరద్ పవార్‌తో సహా 20 మంది కేంద్ర మంత్రులు ఒకరిద్దరు మినహా మొత్తం మన రాష్ట్ర క్యాబినెట్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, గోవా, పాండిచ్చేరిల నుంచి పలువురు మంత్రులు, దాదాపు వంద మంది పార్లమెంట్ సభ్యులు, అసంఖ్యాకమైన ఎమ్మెల్యేలు నెల్లూరును ముట్టడించ బోతున్నారు. ఐఎఎస్, ఐపిఎస్ అధికార్ల సంఖ్య చెప్పనేలేము. ఆరోదావస్ స్పెషల్ అప్పియరెన్స్ సైతం వుంది. నెల్లూరుకు ఒక్కసారి ఇంత మంది వివిఐల రాక ఇంత వరకు లేదు. ఇక ముందు వుండ బోదబోదు.

చరిత్రలో నిల్చి పోనున్న కళ్యాణం

మాగుంట సుబ్బరామరెడ్డి గారి కుమారుడు విజయ్, కళ్యాణమహోత్సవం, జరుగనున్న తీరు వింటేనే అబ్బా అన్పిస్తుంది. జరిగే తీరు చూడడానికి రెండు కళ్ళు చాలవేమో! నెల్లూరు జిల్లా చరిత్రలో, ఈతరం ప్రజల మనఫలకాలలో శాశ్వతంగా నిల్చిపోయే కళ్యాణ మహోత్సవం అది. ఆ ఏర్పాట్లు, వందు గలో పాల్గొనబోయే రాజకీయ, అధికార, అనధికార, వ్యాపార, పారిశ్రామిక, సినిమా ప్రముఖుల పేర్లు వింటుంటే ఒక్క నెల్లూరులోనే కాదు, దేశంలోనే ఎక్కడైనా ఇంతటి జన సమూహంతో ఎవరి పెళ్ళి అయినా జరిగిందా, జరుగబోతుందా అన్న సందేహం కల్గుతుంది. అతిథుల సంఖ్య అంచనా ఎంతో తెలుసా, లక్ష ! అవును, లక్షే !

తినబోతూ రుచుల చర్చ ఎందుకు ? కళ్యాణ వైభవాన్ని పై వారం సవివరంగా ముచ్చటించుకుందాం !

పాలసంఘానికి బెజవాడ సురేష్

నెల్లూరు జిల్లా పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం అధ్యక్షుడుగా శ్రీ బెజవాడ సురేష్ రెడ్డి నిష్పోటిగా ఎన్నికైనాడు. తెలుగుదేశం ఆఖరు నిముషంలో పోటీ నుంచి ఉపసంహరించుకున్నది. సురేష్ రెడ్డి పదవీతాపం చల్లారింది.

మార్కెటింగ్ సొసైటి

జిల్లా మార్కెటింగ్ సొసైటి అధ్య

తరువ / పేజీలో

వైబి నిర్యాణం

"అనాయాసేన మరణం – వినా దైన్యేన జీవనం" – మనిషి కోరదగినవి ఇవి అని శ్రీ వై.బి.రెడ్డి గారు పలుమార్లు అంటుండేవారు. ఆయనకు దైన్యజీవితం లేదు; సునాయాస మరణాన్ని అభిలషించినారు. వై.బి.రెడ్డి గారి విషయంలో ఆ నానుడి సార్థకమైంది. ఆయన అభీష్టం నెరవేరింది. ఇటువంటి సుకృత జీవితం లభించే అదృష్టవంతులు ఎందరుంటారు?

ఇక పదిహేను రోజులకు తొంభైయ్యవ ఏరు ప్రవేశిస్తుందనగా 2వ తేది ఉదయం సునాయాసంగా ప్రశాంతంగా కన్నుమూశారు. తన సహపాఠి సన్నిహిత మిత్రుడు వై.బి.రెడ్డి జన్మదినమైన ఫిబ్రవరి 18 వ తేది శనివారం విందుతో చిన్న అభినందన సభ ఏర్పాటు చేయదలచి ఆ విషయం మాట్లాడడానికి గోపాలరెడ్డిగారు ఆయన వద్దకు శ్రీ గోనుకొండ వెంకట సుబ్బయ్యను పంపారట. గోనుకొండ సంప్రదించి ఇటువచ్చారు. వై.బి.రెడ్డి అటు రూములోకి పోయి మంచం మీద వాలారు. మాటగాని, మూలుగుగాని వినబడలేదు. ఎందువల్లనో మంచంమీద నుంచి క్రిందబడ్డారట. ప్రాణాలు వదిలారు.

వై.బి.రెడ్డిగారు తన ఆరోగ్యాన్ని గూర్చి గర్వంగా చెప్తుండేవారు; ఎక్కడ పరీక్ష చేయించినా ఏ రుగ్మతా లేదని డాక్టర్లు చెప్పేవారట. తాను నూరేళ్ళు జీవిస్తానని ఆయన దృఢ విశ్వాసం.



క్రమపద్ధతి, ప్రియ భాషణం, మనిషి మీద గురుత్వం ఆయనలోని విశేష గుణాలు. ఇన్సూరెన్సు వృత్తిలో అఖండ విజయుడుగా పేరుగన్నారు. అభ్యుదయ రైతు అన్న మాటకు సార్థకత గూర్చారు. ఇందుకూరుపేట రూరల్ బ్యాంక్ అధ్యక్షుడిగా జిల్లాలోనే ఉత్తమ సహకార

తరువ 7 పేజీలో

నెల్లూరు ముచ్చట్లు

(6 పేజీ కొరవ)

కసిగా దగదర్తి వాసి శ్రీ ... నమ ... విద్యుద్బోర్డు నాయుడుగారు ... శ్రీవిష్ణువర్ధన రెడ్డి ... పొదలకూరు మండలాధ్యక్షుడు శ్రీఆదిశేషయ్యగారు ముఖ్యులు; ... కాంట్రాక్టరు శ్రీ వై. కృష్ణయ్య బావ.

నిరాధార వదంతి

నెల్లూరు మునిసిపాలిటీ ఉపాధ్యక్ష ఎన్నిక గురించి రిజర్వేషన్ కాబోతుందని నెల్లూరు రాజకీయ వర్గాలు ఒక వదంతిని గాలిలో వదిలాయి. విచారిస్తే దీనికి ఆధారమే కనబడటం లేదు. అటువంటి పొరపాటు జరగదనే మా నమ్మకం.

ఏ.ఆర్.సి. కరస్పాండెంట్

ఏ.ఆర్. కాలేజి కరస్పాండెంట్

ప్రకటన

నెల్లూరు సబార్డినేటు జడ్జి గారి కోర్టులో జరుగు O.S. 38/82 కేసుకు సంబంధించిన ఆస్తి (దర్గామిట్ట రామనగర్‌లోని ఇల్లు) శివారెడ్డి బుజ్జమ్మ గారిది. ఎవరు అమ్మినను కొన్నను చెల్ల నేరదు.

P.V. Seshaiah
Advocate for Plantiff

అధికారాలను రామ సుబ్రహ్మణ్యంకు — పొరపాటు అధ్యక్షుడు శ్రీఅనం భక్తవత్సల రెడ్డికి అప్పగించారు. శ్రీ మేనకూరు ఆదిశేషారెడ్డి, ధన్యమైపోయింది ఆసంస్థ!

మహర్దశ

(మొదటి పేజీ కొరవ)

ప్రభుత్వమని ఆయన చెప్పుకో గలుగుతున్నారు.

సహకార ఎన్నికలలో కాంగ్రెస్ విజయం సైతం ముఖ్యమంత్రి ప్రతిష్ఠ పెంచిన పరిణామమే. సబ్సిడీ బియ్యం పథకంలో కోత వల్ల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఎదురు తిరుగుతారని విమర్శకులు చేస్తుండిన ప్రచారం నీరుగారి పోయింది. తెలుగుదేశం ఎంత ప్రయత్నం చేసినా ఒక్క జిల్లాలోనూ కో ఆపరేటివ్ బ్యాంకు పెత్తనాన్ని సంపాదించే బలం చేకూర్చుకోలేక పోవడం గమనించ దగ్గ విషయం.

వీటన్నింటి ప్రభావం మొన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో స్పష్టంగా కన్పించింది. ముఖ్యమంత్రి రెండు పారిశ్రామిక సంస్థలకు ప్రైవేటు విద్యుత్ ప్రాజెక్టులు నెలకొల్పేందుకు అనుమతి మంజూరు చేయించారు. మంత్రులలో అధిక సంఖ్యాకులు ప్రతిఘటించినా, వారి వాదాలను తృణీకరించి మునిసి పాలిటీలకు పార్టీ రహితంగా, పరోక్ష పద్ధతిలో ఎన్నికలు జరిపించాలనే నిర్ణయం తీసుకున్నారు. ఇదివరకు క్యాబినెట్ సమావేశంలో ఇటువంటి అంశాలు ప్రస్తావనకు వస్తే మంత్రులు ప్రతిఘటించేవారు. ముఖ్యమంత్రి ముందుగానే వారితో రాయబారం నడిపి, ఒప్పించాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ ప్రస్తావనే లేదు.

ఒక్క పిసిసి మాత్రమే కొరుకుడు పడని సమస్యగా కన్పిస్తుంది. పార్టీ ఎన్నికలు జరుగుతాయనే నమ్మకం ముఖ్యమంత్రికి లేదు. అందువల్ల మొదట్లో ఆయనావిషయం సీరియస్‌గా తీసుకోలేదు.

హనుమంతరావు మాత్రం తన పాటికి తాను ఏర్పాట్లు చేసుకున్నారు. ఇప్పుడు ఎన్నికలు జరిగితే అతనే అధ్యక్షుడు కావడం ఖాయం. అందుకని ముఖ్యమంత్రి పిసిసి నన్నిహితులైన జగన్నాథరావు, మల్లి తులసీదాస్‌లను ముందుకు నెడుతున్నారు. రేపు 12 తేది ఎన్నిక వాయిదాకు ప్రయత్నిస్తున్నారు. అందు లోనూ విజయుడైతే జనార్దన రెడ్డికి ఇక తిరుగే వుండదు.

వైబి

(6 పేజీ కొరవ)

సంస్థగా తీర్చిదిద్దారు. హైస్కూలు కరస్పాండెంటుగా దాన్ని గట్టిపునాదుల మీద నిలిపారు. ఎన్నో ఉత్తమ రచనలకు కృతిభర్త; పిటా శ్రీనాథ జయంతి జరుపుటకు శాశ్వత నిధి ఏర్పాటు గావించిన సాహిత్యాభిమాని శ్రీవైబిరెడ్డి.

వై.బి.రెడ్డి గారి ధర్మపత్ని కాలధర్మం చెందింది. ఏకైక కుమార్తె అంతకుముందే అకాల మరణంపాలైంది. ముగ్గురు మనవళ్ళు, ఒక మనవరాలు మధ్య నిశ్చింతగా చుడుగ్గా జీవితం సాగిస్తుండినారు. మనమరాలు డాక్టర్ సుమతి చిన్న వయస్సులో ఉస్మానియా యూనివర్శిటీ తెలుగుశాఖలో రీడరై నందుకు మురిసి పోయేవారు. 'బాలకృష్ణ భారతి' అనే సంచికను ప్రచురించి శ్రీమతి సుమతి తాతగారి రుణం తీర్చుకున్నది.

వై.బి.రెడ్డి గారి మరణంతో జిల్లా ఒక పాత తరం పెద్దను కోల్పోయింది.

జిల్లా వార్తలు

(5 పేజీ కొరవ)

ఊటుకూరులో డేగా పునాది రాళ్లు

పదవీ కాంత పరిత్యజనా సమయం దగ్గర పడిందనే ఆతురతతో కాబోలు జిప్రప ఛైర్మన్ శ్రీ డేగా నరసింహారెడ్డి తన 'రాజకీయ గురువు' అడుగుజాడలలో నడుస్తూ, పునాది రాళ్ళు పరుచుకుంటూ పోతున్నాడు. మార్చి దాటితే ఈ రాళ్లే కదా, గత జీవిత వైభవాన్ని స్ఫురింపజేసే తీపి గురుతులు!

మొన్న 31 తేది ఒక్క రోజు, సైదాపురం మండలం ఊటుకూరులో రెండు రిబ్బన్లు కత్తిరించి, మూడు శంకుస్థాపనలు జరిపారు. అవి —

ప్రాథమిక పాఠశాల భవనం, ఉపాధ్యాయ సమాఖ్య కేంద్ర భవనం, పశువైద్యశాల, హైస్కూలు అదనపు గదులు మహిళా మండలి భవనం! మండలాధ్యక్షుడు శ్రీ పి. వెంకటనరసింహప్రసాద్ ఈ సభలనధ్యక్షించారు.

గోపాలకృష్ణయ్య చౌదరి, కంభం విజయ రామిరెడ్డి, చేవూరు విజయ మోహన రెడ్డి తదితర తెలుగు నాయకులంతా పాల్గొన్నారు. సర్పంచ్ శ్రీ యారం బాలయ్య నాయుడు కార్యక్రమం నిర్వహించారు.

బహిరంగ వేలము

కాలపరిమితి గడిచినప్పటికీ విడిపించని వస్తువులు.

1. మూతా శోభాగమల్ & సన్స్ పాన్ బ్రోకర్స్ పి.బి. యల్ నెం. 6 మెయిన్ రోడ్ పాకాల వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికీ 2.6.90 నుండి 29.9.90 వరకు గల విడిపించని వస్తువులు 14.2.92 వ తేది ఉ. 10.00 గంటల నుండి మెయిన్ రోడ్డు పాకాలలో పై అడ్రస్ గల వారి అంగడిలో బహిరంగముగా వేలము జరుపబడును.

2. బన్వర్‌లాల్ దయాచంద్ గోధా పాన్ బ్రోకర్స్ పి.బి. యల్. నెం. 36, 4 బజారు వీధి. తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచిప్పటికి 2.6.90 నుండి 31.10.90 వరకు గల విడిపించని వస్తువులు 25.2.92 వ తేది ఉ. 10 గంటల నుండి 4. బజారు వీధి, తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

3. డి. విరంజిలా జైన్ పాన్ బ్రోకర్స్ పి.బి.యల్. నెం. 154, నెం. 4, బజారు వీధి, తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 2.6.90 నుండి 27.10.90 వరకు గల విడి పించని వస్తువులు 25.2.92 తేది మధ్యాహ్నము 3 గంటల నుండి నెం. 4. బజారు వీధి. తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

4. పుఖరాజ్ రామ్‌లాల్ జైన్ పాన్ బ్రోకర్స్ పి.బి.యల్.నం.88, 2-101-1పోస్టాఫీస్ వీధి. రేణిగుంట వారి తాలూకు కాలపరిమితి గడచినప్పటికి 6-9-90నుండి 31-12-90 వరకు గల విడిపిం చని వస్తువులు 26-2-92వ తేది ఉ. 10గం. ల నుండి 2-101-1పోస్టాఫీసు వీధి. రేణిగుంటలో బహిరం గముగా వేలము జరుపబడును

5. సేట్ బాబులాల్ గణేష్‌మల్ పాన్ బ్రోకర్స్ పి.బి.యల్.నెం. 5-69-70, 13/592చిన్నబజారు నెల్లూరువారి తాలూకు కాలపరిమితి గడచి నప్పటికి 17-4-90 నుండి 23-2-92వ తేది వరకు గల విడిపించని వస్తువులు 2-3-91ఉ.10గల నుండి 13/592, చిన్నబజారు నెల్లూరులో బహిరంగముగా వేలము జరుపబడును.

6. బాలకృష్ణా పాన్ బ్రోకర్స్ పి.బి.యల్.నం.62. నెం.2సరోజినిదేవి రోడ్డు, తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడచినప్పటికి 17-7-90నుండి 30-1-91వ తేది వరకు గల విడిపించని వస్తువులు 4-3-92వ తేది ఉదయం 10గం.ల నుండి నెం.2సరోజినిదేవి రోడ్డు, తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

7. పార్వతి పాన్ బ్రోకర్స్, పూతలపట్టువారి తాలూకు కాల పరిమితి గడచినప్పటికి, 11-1-90నుండి 16-7-90 వరకు గల విడిపించని వస్తువులు 5-3-92వ తేది ఉ.10గం.ల నుండి పూతలపట్టులో పై అడ్రసుగల వారి అంగడిలో బహిరంగముగా వేలము జరుపబడును.

8. బన్వర్‌లాల్ పాన్‌బ్రోకర్స్ పి.బి.యల్.నం.9చిత్తూరు రోడ్డు పెనుమూరు వారి తాలూకు కాలపరిమితి గడచి నప్పటికి 29-5-90నుండి 15-12-90తేది వరకు గల విడి పించని వస్తువులు 5-3-92వ తేది మ. 12 గం.ల నుండి చిత్తూరు రోడ్డు పెనుమూరులో పై అడ్రసుగల వారి అంగడిలో బహిరంగముగా వేలము జరుపబడును.

9. రాజేంద్ర పాన్ బ్రోకర్స్. పి.బి.యల్.నెం.141, 202-పట్నాలు వీధి, తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడచినప్పటికి 4-8-90నుండి30-1-91తేది వరకు గల విడిపించని వస్తువులు 7-3-92ఉ. 10ల నుండి 202, పట్నాలు వీధి తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

కె.వి. రామకృష్ణారావు.
ప్రభుత్వము నియమించిన వేలముదారు,
11/268, సంతపేట, నెల్లూరు

శుభాశిస్సులు

మా దేవస్థానంలో మకరజ్యోతి ఉత్సవ ఉభయకర్తలు శ్రీ మాగుంట సుబ్బరామిరెడ్డిMP గారి కుమారుడు చి. విజయ, చి. సౌ.సరితల వివాహమహోత్సవ సందర్భమున మా శుభాశిస్సులు.

బి. పట్టాభిరామయ్య Y.రాధాకృష్ణారెడ్డి, బి.చంద్రశేఖరం
శ్రీ అయ్యప్పస్వామిదేవాలయం (ఛైర్మన్) (పూజారి) తుమ్మగుంట



శుభాకాంక్షలు

నెల్లూరు జిల్లా పాల ఉత్పత్తి దార్ల సహకార సంఘ ఛైర్మెన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన

బెజవాడ సురేష్‌రెడ్డి గారికి

మా హృదయ పూర్వక శుభాకాంక్షలు

సన్నిహితమిత్రులు

వెందోటి సాయి భాస్కరరెడ్డి
లెక్కల భరత్‌రెడ్డి (సుప్రజ వైన్స్)
డేగా సుధాకరరెడ్డి (ఎస్.ఎస్. బార్ అండ్ రెస్టారెంట్)

వెంగళరెడ్డి దామోదరరెడ్డి
వరిదిరెడ్డి రవీంద్రరెడ్డి
భీమా వెంకయ్య

సెక్స్ సమస్యలకు మందులతో చికిత్స జరగదు

డాక్టరు ఇ. రాజగోపాల రెడ్డి
(సెక్సాలజిస్ట్)

సాధారణంగా వైద్యమంటే అధిక సంఖ్యాకులు భావించేది మందులివ్వడమేనని. తరతరాలుగా యీ భావనను తీర్చింపకోవడంతో మందులు లేకుండానే వైద్యం చేయొచ్చని చాలా మంది ఊహించడం సంభవమే. డయాబెటిస్ వున్న ఒక వ్యక్తి తన మిత్రుడితో కబుర్లు చెపుతూ డయాబెటిస్ లక్షణాన్ని అందుకు తాను వాడుతున్న మందుల్ని వివరిస్తే ఆ మిత్రుడు తనకు కూడా డయాబెటిస్ లక్షణాలున్నవని ఊహించుకొని ఆ మందుల్నే వాడడం మొదలు పెట్టారు. అలాంటి భయంకరమైన సంఘటనలు డాక్టర్లకు అప్పుడప్పుడు యెదురవుతూ వుంటాయి. డాక్టర్ల దగ్గరకు వెళ్ళినా అవే వ్రాస్తారు కదా అని చాలా మంది వుద్దేశ్యం. ఇలాగే చాలా వ్యాధులకు డాక్టర్ల సలహా లేకుండానే మందుల షాపుకు వెళ్లి మందులు తెచ్చుకోవడం ప్రస్తుతం సర్వసాధారణ మయిపోయింది. కానీ శాస్త్రీయంగా ఆలోచిస్తే చాలా వ్యాధులకు మందులు అవసరం లేదు. అలాంటప్పుడు మందులు వాడకూడదు. అయితే డాక్టర్లలో రకరకాల స్పెషలిస్టులు వున్నారు కదా, వాళ్ళ బాధ్యతలేమిటి? కేవలం మందులు వ్రాయడం డాక్టర్ల బాధ్యత కాదు. వ్యాధి పరిస్థితిని పరిశోధించి, ఎవరికి మందులు యివ్వాలో ఎవరికి యివ్వకూడదో ఎలాంటి సలహాలివ్వాలో నిర్ణయించడమే వాళ్ళ బాధ్యత. ఈ నిర్ణయం అంత సులభమేమి కాదు. అందుకే రకరకాల స్పెషలిస్టు డాక్టర్లు అవసరమయ్యారు. అభివృద్ధి చెందిన దేశాలలో సాధ్యమయినంత వరకు మందులు యివ్వరు. తప్పని సరి అయితేనే యిస్తారు.

ముఖ్యంగా సెక్స్ సమస్యలకయితే యే కొద్ది మందికో తప్ప మందులు అవసరం లేదు. ఇవ్వకూడదు. సాధారణంగా సెక్స్ సమస్యలకు గురయ్యేది స్త్రీ పురుషులకు సెక్స్ పట్ల సరైన అవగాహన లేక పోవడం చేతనే. సెక్స్‌ను గురించి ప్రతి వ్యక్తికీ ఆటోమేటిక్‌గా తెలుస్తుందని అనుకుంటారు దాదాపు అందరూ. కానీ చాలా మంది స్త్రీలు వంట చేస్తారు కాబట్టి ఏ స్త్రీకైనా వంట చేయడం ఆటోమేటిక్‌గా తెలుస్తుందిలే అని అనుకోరు. పని గట్టుకుని బాలికలకు వంట చేయడం నేర్పిస్తారు. నిజానికి మనం చేసే యే పనైనా క్షుణ్ణంగా నేర్చుకుంటేనే సమగ్రంగా చేయగలం. ట్రయల్ అండ్ ఎర్రర్‌లో నేర్చుకున్నది సాధారణంగా సమగ్రంగా వుండదు. ఏకలవ్యుడు వంటి వ్యక్తులు చాలా అరుదు. సెక్స్‌ను గురించి క్షుణ్ణంగా తెలుసుకోవడానికి అవకాశం లేదు. కాబట్టి ఏకలవ్యుడు లాంటి యే కొద్ది మందో తప్ప చాలా మంది సమగ్రతను సాధించలేరు. ఇది తెలియక సెక్స్ సమస్యలకు గురైన వాళ్లు తమకిదో నరాల బలహీనతనుకొని మందులు వాడుతుంటారు. బలం పుంజుకోవడానికి. శాస్త్రీయంగా ఆలోచిస్తే యిప్పటి వరకు ప్రపంచం మొత్తం మీద యెక్కడా బలం వచ్చే మందులు లేవు. మనం టానిక్కులను వాడితే వాటిని తయారు చేసే మందుల కంపెనీల యజమానులకు ఆర్థికంగా బలం చేకూరుతుంది, మనకు కాదు. ఒక వేళ బలాన్ని పెంచే మందులు వున్నా సెక్స్‌లో ఆనందాన్ని పొందడం మన శరీరంలోని శక్తిపై ఆధారపడి లేదు. మెదడులోని భావాల పైన ఆధారపడి వుంది. కాబట్టి సెక్స్ సమస్యలకు పరిష్కారం మందులు కాదు. ఇటీవల రూపొందించబడిన సెక్సువల్ కౌన్సిలింగ్ లేక సెక్స్‌థెరపీ ద్వారా మాత్రమే పరిష్కారాన్ని పొందగలం.

ఇంత వరకూ నా దగ్గరకు ట్రీట్‌మెంట్‌కు వచ్చిన వాళ్ళలో చాలా మంది వేలకు వేలు మందులకు ఖర్చు పెట్టి తర్వాత వచ్చినవాళ్ళే. బెంగుళూరులో ఒక వ్యక్తి దాదాపు మూడు లక్షలు ఖర్చు పెట్టానని నాతో స్వయంగా చెప్పారు. ప్రస్తుతం మన దేశంలో సెక్స్ సమస్యలకు పరిష్కారమని చెప్పబడే రకరకాల మందులు మార్కెట్టులో వున్నాయి. ఈ మందుల మీదనే కొన్ని మందుల కంపెనీలు ఆధారపడి వున్నవని అనడంలో అతిశయోక్తి యేమీ లేదు. సుమారు రెండు సంవత్సరాల క్రితం అమెరికాలో యిలాంటి మందులను బ్యాన్ చేశారు. కారణం, యిలాంటి మందుల వలన ప్రయోజనం లేక పోగా హాని కలిగే అవకాశముందని శాస్త్రీయంగా నిరూపించబడింది. ఒక విచిత్రమేమిటంటే బొంబాయి లాంటి పెద్ద నగరాల లోని వైద్యకళాశాలల్లో ప్రొఫెసర్లుగా పని చేసే చాలా మంది డాక్టర్లకు కూడా యీ వార్త అందలేదు. ఒక వేళ యిలాంటి వార్తలను మన దేశ పొలిమేర లోనే ఆపివేసే యేర్పాట్లు యేమైనా వున్నాయో యేమో.

సింహపురి

(4 పేజి కొరవ)

ఆరోపిస్తున్నారు. దేవాలయం లేని వీధి, అది ఏమతానికి సంబంధించినదైనా కానివ్వండి. మొత్తం భారతదేశ మంతటా వెతికినా కన్పడదు. దేవాలయాలుండే వీధిలో శవాలు తీసుక రాకూడదంటే, ఎవరి ఇళ్లలో వారు తమ శవాలను పూడ్చుకోవాల్సిందే! దేవాలయం ప్రక్కన స్మశానం వస్తే అభ్యంతర పెట్టడంలో తప్పు లేదు కాని, దేవాలయలుండే వీధులగుండా పోకూడ దనడం అర్థరహితం.

కౌన్సిల్ తీర్మానంలో స్మశాన స్థలం రంగనాయకుల దేవాలయం ప్రక్కన అని వ్రాశారు. ఆ వ్రాసిన ప్రబుద్ధుడెవరోగాని, స్థలానికి, రంగడి గుడికి సంబంధమే లేదు. అజెండా సగం అపార్థాలకు దారితీసింది.

స్మశాన స్థలం ప్రక్కన మంచి నీటి బోర్లు వున్నాయి కాబట్టి అక్కడ నుంచి నీరు తోడితే, శవాల దుష్ప్రభావం నీళ్ళపై పడుతుందన్నది ఒకే ఆరోపణ. ఇది భూగర్భనీటి శాస్త్రవేత్తలు తేల్చి చెప్పవలసిన అంశం.

ఏది ఏమైనా, ఈ చిన్న సమస్యకు ఇంత పెద్ద రచ్చ అనవసరం. ఉభయ పక్షాలనూ సమావేశపరచి, అలజడి లేకుండా సమస్యను పరిష్కరించేందుకు పెద్దలెవరైనా పూనుకోవాలి!

మనలో సగం ఫోటో ఎగ్జిబిషన్

అనాదిగా స్త్రీ జాతి ఎదుర్కొంటున్న స్త్రీ జాతి సమస్యల్ని నేపథ్యంగా తీసుకొని ప్రగతిశీల మహిళావిముక్తి నెల్లూరుజిల్లా కమిటీ 'మనలో సగం' ఫోటో ఎగ్జిబిషన్‌ను 29వ తేదీన మహిళా గ్రంథాలయంలో నిర్వహించింది.

డి.కె.డబ్ల్యు కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి రుక్మిణి ప్రారంభించారు. స్త్రీజాతి సమస్యల్ని ప్రతిబింబించే ఫోటోలను, చైతన్యాన్ని చిందించే కవితలను, తరతరాల స్త్రీ జాతి దోపిడిని తెలియజేసే అంశాలను ప్రదర్శించారు.

'ఎమినో సెంటసిస్' పరీక్షల ద్వారా స్త్రీ గర్భస్థశిశు పరీక్షలను, ప్రకటనలలో స్త్రీని నగ్నతలేని విధంగా

దురాచారాల్ని, అత్తవారింట్లో హత్యల్ని, ఆత్మహత్యల్ని ఈ పోటీలు దుమ్మెత్తిపోస్తున్నాయి.

షటిల్ పోటీలు

నవాబుపేటలోని సూపర్ స్టార్స్ షటిల్ క్లబ్, నెల్లూరు టౌన్ స్థాయిలో ఉగాదిరోజు షటిల్ బాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నది. ప్రథమబహుమతి రోలింగ్ షీల్డ్ బహూకరిస్తారు. వివరాలకు శ్రీ పి.వి.సుబ్బారెడ్డి అధ్యక్షుడు, 3-1059కుమ్మరివీధి, నవాబుపేట, నెల్లూరు-2అన్న చిరునామాకు వ్రాయాలి.

భారతి మహిళా మండలి రిపబ్లిక్ డే

దర్గామిట్టలోని భారతి మహిళా మండలి లో 26తేది రిపబ్లిక్‌డే దినోత్సవం జరిగింది. డాక్టర్ బి.సి.నారాయణ, సెటిల్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ శ్రీ కె.వి.రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. శ్రీమతి ఎ.రాజేశ్వరమ్మ, రాధిక ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు.

పణుగుడు

4 పేజి కొరవ

అని కేటాయింపులు జరిగిపోతాయి. గ్రామ అవసరాలు, పరిస్థితులు పరిగణనకు తీసుకొని అప్పు పథకాలు రూపొందించే వారు వుండరు. ఎన్టీ రామారావు ఎంతో ఉన్నతాశయంతో సింగిల్ విండో విధానాన్ని రూపొందించారు. కాని ఆచరణలో చిత్తశుద్ధి లేక పోవడం వల్ల అది విఫలమై పోయింది. ఆ విధానం ఆచరణకు వచ్చివుంటే నిజంగా సహకార సంస్థలకు జీవం వచ్చివుండేది. గ్రామస్థాయిలో గ్రామ అవసరాలకు అనుగుణంగా విధానాలు రూపొందించుకొని అమలుచేసే స్వేచ్ఛ ప్రజా ప్రతినిధులకు లభించి వుండేది. అటువంటి పరిస్థితులలో సహకార సంస్థల కోసం పోరుసల్పినా అర్థం వుంటుంది. అధికారులు చెప్పిన వారికి, చెప్పిన పథకాలకు, చెప్పినప్పుడు, వారు నిర్ణయించిన మొత్తాలను పంచేందుకు సహకార సంఘా లెందుకు? వాటికి ఎన్నికలు ఎందుకు? వాటికోసం పోటా పోటీలు ఎందుకు? రాజకీయ నిరుద్యోగాన్ని పారద్రోలడానికి వివిధ స్థాయిలలో వివిధ నాయకులకు పదవులు కట్టబెట్టడానికి, తిన గలిగిన వారు తినగల్గినంత తినే అవకాశం కల్పించడానికి తప్ప సహకార సంఘాలు ఎందుకు ఉపయోగపడుతున్నాయి? వీటినన్నింటిని రద్దుచేసిపారేసి, వాణిజ్య బ్యాంకుల ద్వారానే అప్పుసప్పులు పంపకంచేస్తే, సహకారశాఖ నిర్వహణ కయ్యే 70,80కోట్ల రూపాయల ప్రజాధనం మిగిలిపోదా? గ్రామాలు రాజకీయ కక్షలకు, కార్పణ్యాలకు దూరంగా, ప్రశాంతంగా బ్రతకవా?

సహకార సంఘాలే కాదు- సహకారం పేరుతో నెహ్రూ హయాం నుంచి చేపట్టిన ప్రతి పథకము, ప్రతి సంస్థ నిర్వీర్యమై పోయాయి. స్వాహాకారానికి ప్రతీకగా మారిపోయాయి. నెల్లూరు వరకు చూస్తే స్పిన్నింగ్‌మిల్లు, జరీఫ్యాక్టరీ, హ్యాండ్‌ల్యూమ్ ప్రాజెక్ట్, కోవూరు చక్కెర ఫ్యాక్టరీ వంటివన్నీ ఏ దుస్థితిలో వున్నదీ మనకు తెలిసిందే. గ్రామ స్థాయిలో ఏర్పాటుచేసిన సహ సహకార సమష్టి వ్యవసాయ క్షేత్రాలు అయిపులేకుండా పోయాయి. దేశమంతటా ఇదే పరిస్థితి. రష్యా, చైనాలలోనూ ఇదే జరిగింది. ప్రపంచంలో ఎక్కడా సహకార సిద్ధాంతం ఫలించదని తేలిపోయి నప్పుడు ఇంకా ఆ సంస్థలను కొనసాగించడం దేనికి? ప్రజల డబ్బు దుబారా చేయడం దేనికి?

పంచాంగం

ఫిబ్రవరి నెల తిథులు

మాఘశుద్ధ

తే8 శని పంచమి పూర్తి
తే9ఆది షష్టి పూర్తి
తే10సోమ సప్తమి పూర్తి
తే11మంగళ అష్టమి రా. గ. 4.20
తే12బుధ నవమి రా.గ. 3.20
తే13గురు దశమి రా.గ. 1.25
తే14శుక్ర ఏకాదశి రా.గ. 11.25

స్వయంపాకుల శ్రీనివాసులు

శివారెడ్డి పద్యాలు

తేగుంటపాడు

తేగుంటపాడు గ్రామము
బాగోగులను గూర్చి కవిని ప్రశ్నికంచి!
బోగంపల్లెది యీ క్షే
రాగికేమి తెలుసుబ్రహ్మరాక్షసము ప్రతిది!

గడియకొక్క తీర్పు గంటగంటకు మార్పు
నీతి నిష్ఠలేంది రైతు బిడ్డ
కాస్తో కూస్తో చెంబ కాలానుగుణ్యంగ
అతి జయరు ఎంతో అవసరమ్ము!
ఉన్నభూమి బుట్ట పూర్తై పాసేను
పిడగడిగినాసి పెంచలాత్మి
పెంచితేమిశిస్తు పెరిగితే వాకేమి
కలము చాలు వృద్ధ కవికి నాకు!

గ్రీటింగ్సు

ఒక్క ముక్క కవిని పోశాస్త్ర యింగ్లీషు
ఎందుకండి యీ కవికింగ్లీషు గ్రీటింగ్సు
లేని పోని శ్రమలు దేనికండి!

కోవూరు ఎమ్మెల్యే

కొత్తగారు మనకు కోవూరుయమ్మెల్యే
నీతి నిష్ఠయందు నిండుకుండ
పేరు చంద్రశేఖర్ సార్ ప్రఖ్యాతి
కాఫీ అవసరంల కల్పమోంది!

మాగుంట వారి పెళ్ళి

పెళ్ళి రాత్రి పూట వెన్నెల్ల వీలైన
పోక పొయ్యే చెట్టు పొయ్యేదెక్కి
ప్రాప్తముందా నీకు ప్రతిదీలాభిస్తుంది
వింతపడకు తృప్తి ఎంత వరకు ?

గ్రామాధికార్లు

గ్రామాధికార్లు తిరిగి
మామూలే వచ్చి బ్రతికి మళ్లొస్తారా
శిమంగ, చీప్ మినిసరు

పేరు ఇచ్చినందుకు రెండు లక్షలు నష్టం!

మన్నెం అడవుల్లో సాంఘిక సేవల ద్వారా ప్రచారాన్ని, ధైర్య సాహసాల మూలంగా గిరిజనుల్ని ఆకట్టుకున్న వనిత యదార్థ గాథ "మన్నెంలో మంగమ్మ". దీని నిర్మాత ద్వారంపూడి నరసారెడ్డి గతంలో "ఉదయం, రక్తకన్నీరు" భాగస్వామి. ఇది మహిళాభ్యుదయ చిత్రమవడం వల్ల నిర్మాత కోర్కె మేరకు ఆ చిత్రాన్ని తాను సమర్పిస్తున్నట్లు ప్రకటనల్లో వేసుకోవటా

అయ్యో పాపం, శారద!

నికి శారద సమ్మతించింది. పశ్చిమ గోదావరి జిల్లా బుట్టాయి గూడెంలో షూటింగ్ ప్రారంభమైంది; మూడో రోజుకే డబ్బు అయిపోవడం వల్ల, డబ్బు తీసుకరావడానికి మద్రాస్‌కు వెళ్ళిన నిర్మాత ఎంతకీ తిరిగి రాలేదు. షూటింగ్ కుంటుబడింది. యూనిట్ లోని వారికి 'సమర్పకురాలు' శారద సమాధానం చెప్పాల్సిన అవసరం ఏర్పడింది.

యూనిట్ ఖర్చు, హోటల్ బిల్స్‌కి చాలా డబ్బు కావాలి. ఈ టెన్షన్ భరించలేని శారద ఒకరి చేత మద్రాసు నుంచి తన సొంత డబ్బు రెండు లక్షల వరకు తెప్పించి, అక్కడి బిల్లులు చెల్లించి, యూనిట్‌లోని వారందరికీ మద్రాసుకు తిరుగు ప్రయాణానికి ఏర్పాట్లు చేసింది. ''సమర్పకురాలు''గా తన పేరు వేసుకోవడానికి ఒప్పుకున్నందుకే శారదకు – అన్ని తిప్పలు !

సింగీతం "అమృత కలశం"

సింగీతం శ్రీనివాసరావు "అమృతకలశం" అనే జానపద చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. వెంకటేశ్ నాయకుడు. సురేష్ ప్రొడక్షన్స్ అధినేత డి. రామానాయుడు నిర్మాత. కె.వి.రెడ్డి శిష్యుడైన నెల్లూరియుడు సింగీతం ఈ జానపద చిత్రంలో తన తడాఖా చూపించనున్నాడు.



సీతారత్నంగారి అబ్బాయిలో వాణిశ్రీ

సుప్రీం కోర్టులో తార విడాకుల కేసు !

''రాజా'' వగైరా తెలుగు, తమిళ చిత్రాలలో నటించిన పద్మప్రియ తనను 1983లో వివాహమాడిన సి.ఆర్. శ్రీనివాసన్ తనను శారీరకంగా, మానసికంగా నానా హింస పెట్టినందువల్ల ఒక కంటి చూపునూ, పాక్షికంగా స్వర మాధుర్యాన్నీ కోల్పోయినందు వల్ల విడాకులు కోరింది. ఆమె శ్రీనివాసన్‌కు ప్రతినెలా 750 రూపాయలు చెల్లించేలా మద్రాసు హైకోర్టు ఆదేశించింది. ఇది వరకటిలా తానిప్పుడు సినిమాలలో నటించలేక పోతున్నందువల్ల, తన ఆదాయం ఏటా ఎనిమిది వేలు మించడం లేదని, ఈ పరిస్థితిలో శ్రీనివాసన్‌కు అంత భరణం, ఎలా చెల్లించగలననీ, విడాకుల కేసు వాయిదాల మీద వాయిదాలు పడేందుకు శ్రీనివాసన్ ఇలా అనేక వ్యూహాలు పన్నుతున్నాడనీ పద్మప్రియ ఇటీవల సుప్రీమ్ కోర్టుకు మనవి చేసుకుంది. అది ఖండిస్తూ శ్రీనివాసన్ ఆమెకు అరవై లక్షలకు పైగా ఆస్తిపాస్తులున్నాయని, ఫోను – కారు వగైరాలున్నా ఆమె ఆదాయపు పన్ను అసలు చెల్లించడం లేదని అన్నాడు. అతని వాదనను న్యాయమూర్తి కులదీప్ సింగ్ తోసి పుచ్చుతూ, "నువ్వు మగవాడివి. ఉద్యోగం పురుషధర్మం. మంచి నటుడిగా కూడా ఉన్నావు. నువ్వెందుకు సినిమాలలో నటించకూడదు?'' అంటూ, మద్రాసు న్యాయస్థానం అతనికి చెల్లించమన్న భరణం మీద స్టే ఇచ్చారు. శ్రీనివాసన్ దంత వైద్యుడు; రంగస్థల నటుడు కూడా. ఇప్పుడు పద్మప్రియకు ఎనిమిదేళ్ళ కూతురుంది. ఒకప్పుడు అచ్చం హేమమాలినిగా కనిపించిన ఈమెలో ఇప్పుడు మునుపటి అందచందాలు లేవు. సినిమా ఛాన్సులు కరువైనందు వల్లఅడపాదడపా మద్రాసు దూరదర్శన్ కార్యక్రమాలలో పాల్గొంటోం



ఇటీవల మద్రాసులో జరిగిన అభినందన సభలో ఆంధ్రప్రదేశ్ ఓడరేవుల మంత్రి శ్రీ ఆర్. దామోదరరెడ్డి చేతుల మీదుగా మెమెంటో స్వీకరిస్తున్న శ్రీ టి. సుబ్బరామిరెడ్డి. చివరన ఆంధ్ర సోషల్ & కల్చరల్ అసోసియేషన్ సాంస్కృతిక విభాగం కన్వీనర్ కేతిరెడ్డి జగదీశ్వర రెడ్డి.

బూతు మాట వినపడితే కత్తిరిస్తాం!

''ఈయన కళాబంధు; వితరణశీలి అన్న [illegible] తెలుసు. ఈయనకు కీర్తి కాంక్ష [illegible] ఎక్కువ అన్న విషయమూ చాలా మందికి తెలుసు'', అన్నారు కుండ బద్దలు కొట్టినట్లు మాట్లాడడానికి వెనుకాడని డాక్టర్ భానుమతీ రామకృష్ణ – జనవరి 26 న టిటిడి అధ్యక్షుడు, కేంద్ర సెన్సార్ బోర్డ్ ఉపాధ్యక్షుడు శ్రీ తిక్కవరపు సుబ్బరామిరెడ్డిని మద్రాసులోని ఆంధ్ర సోషల్ అండ్ కల్చరల్ క్లబ్ ఘనంగా సన్మానించినపుడు."ఆమె మా తల్లి లాంటిది. మా తల్లిగారు కూడా ఇలాగే నా గురించి విమర్శించేవారు,'' అంటూ సుబ్బరామిరెడ్డి ''ఇటుపైన చలన చిత్రాలలో అసభ్యకరమైన దృశ్యాలు ద్వంద్వార్థాల మాటలు తొలగించడంలో కఠినంగా వ్యవహరిస్తాం. ప్రతి ఒక్కరూ సామాజిక సేవలలో పాల్గొనాలి'' అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఓడరేవుల శాఖామాత్యులు శ్రీ దామోదర్ రెడ్డి ''కళాబంధుగా సంఘసేవకుడుగా శ్రీ సుబ్బరామిరెడ్డి సన్మానాలకు అర్హుడు''

మద్రాసు సన్మానంలో సుబ్బరామిరెడ్డి

అన్నారు. సంగీత దర్శకుడు చక్రవర్తి వ్యాఖ్యాతగా నిర్మాత డి. రామానాయుడు అధ్యక్షత వహించిన ఈ సభలో రాష్ట్ర పర్యాటక సంస్థ అధ్యక్షుడు శ్రీ సుధాకరరెడ్డి, శ్రీ యార్లగడ్డ శంభుప్రసాద్, శ్రీ ఎల్.వి. రామయ్య, శ్రీ ఇ. ఎస్. రెడ్డి, సినీ నటి యమున ప్రసంగించిన అనంతరం శ్రీ కె.జగదీశ్వరరెడ్డి వందన సమర్పణ గావించారు. అసోసియేషన్‌కు డాక్టర్ భానుమతి రామకృష్ణ పాతిక వేల రూపాయల విరాళాన్ని ప్రకటించారు.

నెంబర్ లేని తార కారు

కుష్బూ ఒక కాంటెస్సా కారు కొన్నది. చాలా కాలమైనా ఆ కారుకు ఇంత వరకు నెంబర్ ప్లేట్ లేదు. ''ఫర్ రిజిస్ట్రేషన్'' అనే అట్టలు మాత్రం కారు ముందు, వెనుక వేలాడుతుంటాయి. అసలు మద్రాసులో స్కూటర్‌కి నెంబర్ ప్లేట్ లేకపోతే స్పాట్ ఫైన్ విధిస్తారు. ఈ విషయం కుష్బూ తో చెప్తే, "ఆ...నా దగ్గరికి ఏ ట్రాఫిక్ పోలీస్ వస్తారు లెండి" అంది నిర్లక్ష్యంగా నవ్వుతూ! ఎక్కడో ఉత్తరాది నుంచి వచ్చిన ఈమె తమిళ హీరో ప్రభు ప్రాపకంతో నేరు తమిళంలో టీటీ స్టార్ అయింది. తాను నటించే కొన్ని చిత్రాలను తమిళనాడులో పంపిణీ చేస్తోంది కూడా?

దాసరి పద్మశ్రీ ఏమైంది ?

"అమ్మ రాజీనామా" అభినందన సభకు విచ్చేసిన విద్యాశాఖా మాత్యులు, మన ప్రధాని పుత్రుడుశ్రీ పి.వి. రంగారావు "బహిరంగ రహస్యం" అంటూ ఒక నిలువెత్తుపూలదండను తెప్పించి, గొప్ప సస్పెన్స్ సృష్టించారు. ఆ దండను దాసరికి వేస్తూ ఆయనకు త్వరలోనే 'పద్మశ్రీ' రాబోతోందని సభాముఖంగా ప్రకటించారు. వేదికను అలంకరించిన వారు, సభికులు హర్షధ్వానాలు చేశారు. అప్పుడు దాసరి ముఖం వెయ్యి క్యాండిల్ బల్బులా ప్రకాశించింది. కాని 'పద్మశ్రీ' కె. విశ్వనాథ్‌కు, 'పద్మభూషణ్' జగ్గయ్యకు దక్కాయి. కె. విశ్వనాథ్ [illegible] జీవితాన్ని పరిశీలించిన వారికి [illegible] కృషికి నిర్వచనమేమిటో అర్థమవుతుంది. [illegible] ఆయన ప్రతిభకు [illegible] 'శంకరాభరణం' చాలు. ఇక [illegible] అనేక రంగాలలో అభినివేశమున్న [illegible] నటుడు, రచయిత, వక్త, రాజకీయ [illegible] చిత్రకారుడు, చిత్ర నిర్మాత, పాత్రికేయు[illegible] 1944 లో "దేశాభిమాని" దిన పత్రికలో ఉపసంపాదకునిగా "ఆంధ్ర రివ్యూ" అనే మాస పత్రిక సంపాదకుం

[illegible] పని చేశా[illegible] 1948 లో ఆకాశవాణిలో [illegible]

వార్తలు వినిపించేవరన్న విషయం సర్వవిదితమే. 1968 లో అంతర్జాతీయ

పి.వి.కుమారుడి జోస్యం ఫలించలేదు!

సంస్కృత విశ్వవిద్యాలయం 'కళాప్రపూర్ణ' బిరుదును, 1991 లో తెలుగు విశ్వవిద్యాలయం 'డాక్టరేట్'ను ఇచ్చి గౌరవించాయి. కాని, దాసరి విషయంలో పి.వి. రంగారావు ఎందుకు పొరబడ్డారో ఆశ్చర్యంగా ఉంది !

జమీన్‌రైతు
సంవత్సర చందా రూ. 75
అర్ధ సంవత్సర చందా రు. 40
[illegible]

జమీన్‌రైతు
సంవత్సర చందా రూ.75/-
అర్ధ సంవత్సర చందా రూ. 40
విడిప్రతి 1.50

హెచ్చరిక

మా కక్షిదారురాలు నెల్లూరు టౌన్ RR వీధి కాపురస్తురాలు శ్రీమతి మద్దాలి విలాసమ్మ w/o. లేట్ M. బాలసుబ్రహ్మణ్యం (అడ్వకేటు) యిచ్చిన సమాచారము ప్రకారం యావన్మందికి తెలుపడమేమనగా నా కక్షిదారురాలు భర్త మద్దాలి బాలసుబ్రహ్మణ్యం, ఆయన తండ్రి లేట్ M.V. సంజీవయ్య, ఆయన సోదరుడు శంకర ప్రసాద్ వారి యావత్తు జాయింటు కుటుంబ ఆస్తులను 1969 సంవత్సరము లో వ్రాసుకొని 17-1-70 వ తేదీన సదరు పంపకమును, లిస్టుల ద్వారా నమోదు పరుచుకొని, ఎవరికి లభ్యమైన వారివారి వాటాల ఆస్తులను తదా దిగా ప్రత్యేక స్వాధీన అనుభవములు గలిగి వుండినారు. సదరు పంపకం ప్రకారం నెల్లూరు టౌన్ 15 వ వార్డు R.R వీధిలోని యింటి నెంబరు 541, కొట్టు నెంబరు 542, బాలసుబ్రహ్మణ్యం భాగమునకు లభ్యమైనవి. తరువాత సదరు పంపకంలో శంకర ప్రసాదుకు లభ్యమైనవి. తరువాత సదరు పంపకంలో శంకరప్రసాదుకు లభ్యమైన నెంబరు 540 కొట్టును వాక్లయింటు భర్త బాలసుబ్రహ్మణ్యంగా రిపేర విక్రయించి 1987 సంవత్సరం మార్చిలో రిజిష్టరు చేసి యిచ్చినారు. సదరు పంపకంలో, MV సంజీవయ్య, శంకరప్రసాద్ గార్లకు రాబడిన యావత్తు ఆస్తులను, వారు ప్రత్యేక రిజిష్టరు విక్రయముల ద్వారా, లోగా కుటుంబ పపకమును పలుకరించుచూ, విక్రయించి వున్నారు. సదరు యిల్లు నెం 541, కొట్టు నెం. 542. బాలసుబ్రహ్మణ్యం పేర మున్సిపల్ రికార్డులో, మ్యుటేషను జరిగి, పన్నులు వగైరాలు చెల్లించుచూ, 13.5 991 న విస్పంతువుగా చనిపోయినారు. దరిమిలా నా క్లైయింటుకు ఆమె భర్త వ్రాసి యిచ్చిన వీలునామా ద్వారా సదరు యిల్లు, కొట్టు వగైరాలు సంక్రమించి సంపూర్ణ హక్కులు అనుభవములు గలిగి యున్నవి. సదరు 15 వ వార్డు లోని 541 నెం. యిల్లు, 542 నెం. కొట్టును గురించి శంకర ప్రసాద్ కు గాని, మరెవ్వరుకు గాని, ఎట్టి హక్కు అనుభవము లేవు. సదరు యిల్లు, కొట్టు గురించి మద్దాలి శంకర ప్రసాద్ తన తాలూకు వారితో, పరికు పడి, కొంత భాగమును అమ్ముటకు ప్రయత్నము జరుపుచున్నట్లు మా కక్షిదారురాలికి తెలియుచున్నది. కావున, 15 వ వార్డు లో 541, నెం. యిల్లు, 542, నెం. కొట్టును గురించి సదరు శంకరప్రసాద్ గాని, మరెవ్వరు గాని, ఏ విధమైన అన్యాక్రాంతములు జరిపినను, అట్టివి మా కక్షిదారురాలిని బద్ధ పరచవు. కొనుగోలు దారులకు ఏ విధమైన హక్కులు సంక్రమించవు.

M. మల్లికార్జున రావు

పినాకినీ తీరం

(2 పేజీ కొరవ)

పదవి వచ్చినంత మాత్రాననే మనసులో మరోక ఆలోచన వుంటే అభిప్రాయం మార్చుకునే వాడు కాదు. కాని ఆటీవల ఆయన ప్రత్యక్షంగా, బహిరంగంగా రంగంలో దిగడం లేదు. అందువల్ల ఇష్టం వున్నా లేకున్నా రామచంద్రారెడ్డి అభ్యర్థిత్వానికి వ్యతిరేకంగా వ్యవహరించవలసి వచ్చింది. శ్రీ వెంకట రత్నం నాయుడిని దృష్టి హైదరాబాదు మీద వుంటుంది. ఈ దీని మీద వుండదు. ఆయనలో తొందరపాటు, తొట్రుపాటులుండవు. దిగజారుడూ వుండదు. సొసైటీ ఎన్నికలలో ఆయన ఆనం వారి శరణు జొచ్చారనే మాటలో కించిత్ కూడా నిజం లేదని తెలిసింది. ఆకలితో నకనకలాడుతున్నా సింహం ''జీర్ణ తృణంబు మేయునా'' అని ఒక రాజకీయ వాది వ్యాఖ్యానించారు. అందువల్ల ఆయన వైఖరి అందరి నిర్ణయానికి అనుకూలంగా వుంటుంది గాని భిన్నంగా వుండదు. జె.కె. బ్యాంకు రాజకీయాల్లో తల దూర్చినట్లు లేదు; ఆయన ప్రమేయం ఏమీ వుండబోదు. నల్లపరెడ్డి శ్రీనివాసుల రెడ్డి మాత్రం తన ఓట్లు పోటీ చేస్తే చంద్రమోహన్ రెడ్డికి వేయిస్తారు కాని రామచంద్రారెడ్డికి పొరపాటుగా కూడా వేయనివ్వరు. కాంగ్రెస్ వాదివి, ఇదేమి వెధవ బుద్ధి అంటే, సహకార ఎన్నికలు పార్టీ పరంగా జరుగలేదు గదా అని సమర్థించుకుంటారు.

ఇక మిగిలి వుండేది ఆనం వారు. ఆనం వారంటే సంజీవ రెడ్డి గారు కాదు; ఆయన హైదరాబాదు లోనే వున్నారు. వివేకానందరెడ్డి మాత్రం ఆవేదనతో వున్నారు; అసంతృప్తితో వున్నారు; అక్కసు వెళ్లగక్కుతున్నారు. తనకు అభ్యర్థిత్వం ఇవ్వలేదనే దాని కంటే, ఈ విషయంలో తమను పూర్తిగా విస్మరించారనే బాధ అతనిలో ద్యోతకమవుతుంది. బ్యాంకు అధ్యక్షతకు ఒకసారి పోటీ చేసిన వాడు; దాన్ని ఆశిస్తున్నవాడు; అందువల్ల అతనిలో ఆ అసంతృప్తి వుండడం సహజమే. జనార్దన రెడ్డిని నమ్ముకొనిఆయన సంచన చేరినందుకు ఇదా ఫలితం అనే నిర్వేదం, నిరుత్సాహం, నిస్పృహలు ఆయనలో తీవ్రంగా వున్నట్లు కూడా కనపడుతుంది. వెనక్కుపోలేరు; ముందుకు పోయే అవకాశం ఇవ్వడం లేదు. ఈ ఆందోళనతో సతమతమవుతున్నారు. నిజమే, నన్నడిగితే తన ఈ పరిస్థితికి తనలోనే ఏదో లోపం వుందనే సంగతి వివేకానందరెడ్డి మనసుకు తెచ్చుకోలేదు. లేకుంటే రాత్రింబవళ్ళు శ్రమించి పనిచేసే పట్టుదలగలిగిన వివేకానందరెడ్డి ఈ పాటికి ఎంతో పైన వుండి వుండాలి. ఈ విషయం ఆత్మపరిశోధన చేసుకుంటే లోపం ఏమిటో అతను తెలుసుకోగలడు. నిలకడ కావాలి, సహనం కావాలి, చిత్తశుద్ధి వుండాలి, గంభీరత హుందా తనం తెచ్చుకోవాలి, గుణత ద్యోతకం కావాలి, మాటలు తగ్గాలి, ఆధారపడదగ్గవ్యక్తి అనే నమ్మకం కల్గించుకోవాలి. అభిమానం వున్న వాణ్ణి కాబట్టి, చనువుతో ఒక్క మాటలో చెప్తున్నాను — వివేకానందరెడ్డిలో పిల్లతనం పోవాలి! అప్రియమైన ఈ మాటలను, వివేకానందరెడ్డి సరిగా అర్థం చేసుకుంటాడనుకుంటాను. ఓపిక పడితే భవిష్యత్తు వుంటుందని నా అభిప్రాయం.

బ్యాంకు ఎన్నికలకు సంబంధించి వివేకానందరెడ్డి కూడా — ఓట్లు ఎన్నయినా గాని, బలం ఎంతైనా గాని — ఒకే శక్తి అనేది నిర్వివాదం. మనసులో ఎంత ... చంద్రమోహన్ రెడ్డికి వెయ్యరనుకుంటాను. పైగా వేమారెడ్డి పట్ల వారికి విముఖత లేదు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ సొసైటీలుగా ఎన్నివున్నాయా — ఒక్క నల్లపరెడ్డి శ్రీనివాసుల రెడ్డికి మినహాయించి — ఒక్క ఓటు కూడా వ్యతిరేకంగా పోదు. శ్రీనివాసులు రెడ్డి ఓట్లు కూడా కొన్ని ఇటు పడినా ఆశ్చర్యం వుండదు. అటువంటప్పుడు 'శృంగ భంగం' కలుగబోయేది కాంగ్రెస్‌కు కాదు. అంత దురుసుగా మాట్లాడిన తెలుగుదేశం తేగా నారసింహారెడ్డి గారికి! ఎంత రాజ్య సభ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్నా, ఎన్టీఆర్‌కు ఎంత మోదాన్ని కూర్చడానికైనా, శ్రీ తేగా నారసింహారెడ్డి అంత పరుషంగా మాట్లాడాల్సా. నారసింహారెడ్డి గారిలో మార్పు ఈ మూడు నాలుగునెలల నుండి కొట్టవచ్చినట్లు కన్పిస్తున్నది.

పదవి పెద్దదని కాదు గాని వేమారెడ్డి అదృష్టవంతుడు. శాసన మండలి సభ్యత్వం ఎవ్వరి వ్యతిరేకత లేకుండా సునాయాసంగా లభించింది; ఇప్పుడు బ్యాంకు అధ్యక్షత్వమూ సులభంగా దొరి



విఆర్‌సి హైస్కూలు జరిగిన జిల్లా స్థాయి గ్రిగ్ స్మారక పోటీలలో క్రీడాకారులను పలుకరిస్తున్న ఆనం వివేకానందరెడ్డి, కృష్ణదేవరాయ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయ కుమార్: వాలీ బాల్ ఆట ప్రారంభం

కింది. సరదా పడి; అందువల్ల అంతా సానుకూలం గానే వుంటుంది. వడ్డించేవాడికి శ్రమ గాని, తినేవాడికి ప్రయాస ఏముంది? ఎన్నిక తర్వాత రామచంద్రారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసుకుంటాను; ఈ విషయంలో ఏకత్రాటి మీద నడిచినందుకు కాంగ్రెస్ ముఖ్యులందరినీ మనసారా అభినందిస్తున్నాను.

NDL

ప్రాణదాత

(11 పేజీ కొరవ)

సరిగ్గా అతక లేదు. ప్రేమ జంట హుషారుగా నటించారు.

డాక్టరును విలన్లు కూడా ఎదురవుతుంటారు. పల్లెటూళ్ళో వైద్యం చేస్తున్నపుడు. అక్కడి మరో వైద్యుడు (కోట శ్రీనివాసరావు) వృత్తి రీత్యా ఈర్ష్యతో డాక్టర్ పై పగబూనుతాడు. ఒక రోగి చావు కేసులో డాక్టర్ని ఇరికించి కోర్టుకెక్కిస్తాడు. విలన్ కోట బాగా విషం కక్కాడు. డాక్టర్ కూతురు ప్రేమలోనూ ఒక విలన్ (పరచూరు రవి) తలెత్తుతాడు. ప్రేమ పోటీల్లో ఈ ఫేటా విలన్‌గా పరచూరు రవి చక్కగా ప్రతిభ చూపాడు.

డాక్టరుకు నమ్మకమైన శిష్యుడు కూడా వున్నాడు. (గిరిష్‌కర్నాడ్). ఇతను చివరన ఆపరేషన్ చేసి డాక్టరును ... పరిస్థితి తెస్తాడు. పరచూరి ప్రదర్శు వ్రాసిన ఈ కథ చాలా వరకు కృత్రిమంగా వున్నా డాక్టర్ పాత్ర వారి పరువునిలిపింది. ఇవి ఒక అంగ్ల చిత్రం నుంచి అరువుతెచ్చుకున్న పాత్రలు. అల్లు రామలింగయ్య, బ్రహ్మానందం, బాబూమోహన్ హాస్యం బాగున్నాకథాగమనానికి అడ్డు తగిలింది. రాజ్-కోటి సంగీతం మహీధర్ ఫోటోగ్రఫీ ... ప్రాణంగా నిలిచాయి.

అప్పుల అప్పారావు

(11 పేజీ కొరవ)

అప్పారావు. భార్య అనుమతి ఇచ్చినా రెండవ పెళ్ళికి సిద్ధ పడడం స్త్రీ సమ్మతమూ కాదు; న్యాయ సమ్మతం కాదు; నాగరికతా కాదు. పురుషాహంకార సమాజపు కుళ్ళు బుద్ధికి ప్రతీక అది. ఆ చచ్చు సంఘటనను కేంద్ర బిందువుగా చేసుకొని కథ నడిపారు దర్శకుడు. స్త్రీ పట్ల, సమాజంలో, కుటుంబంలో వారి స్థానం పట్ల కనీసపాటి అవగాహన, గౌరవం లేని ఇటువంటి వారు తీసిన చిత్రాను స్త్రీలోకం బహిష్కరించవలసిన అవసరం వుంది.

ఈ చిత్రంలో నటించిన రాజేంద్ర ప్రసాద్, బ్రహ్మానందం, కోట మల్లికార్జునరావు, జయలలిత, రమాప్రభ వగైరాలంతా హాస్యబ్రహ్మలే. అలాగని పంచి హాస్యాన్ని ఆశించి చిత్రం చూస్తే నిరాశే మిలుగుతుంది. వీళ్ళు సృష్టించిన హాస్యం చౌకబారుగా వుంది. ఆ చచ్చు హాస్యం సృష్టించ డానికి కూడా చాలా అడ్డదారులు తొక్కారు. ఒక ప్రముఖ వ్యక్తి ఇంటి పేరు మరోప్రముఖ వ్యక్తి అసలు పేరుతో జతచేసి నామకరణం చేశారు. నాదెండ్ల, అంజయ్య, అక్కినేని, రామారావు వంటిపేర్లతో హాస్యం కోసం తంటాలు పడ్డారు. హిందీ తెలుగు పాటలు కలగా పులగం చేసిజోడించారు. నవ్వించేందుకు శ్రీరాం వ్రాసిన మాటల్లోను, వేటూరి, సాహితి, భువనచంద్ర పాటల్లోనూ ద్వంద్వార్థ పదజాలప్రయోగం పుష్కలంగా జరిగింది. మరో ప్రత్యేక ఆకర్షణగా ప్రముఖ హీరో చిరంజీవి జన్మదిన వేడుకలను చూపెట్టారు. హీరో, హీరోయిన్ను ''ఒసే'' అని పిలవటం, అలాగే హీరోయిను హీరోను "ఒరే" అని చిత్రం పొడవునా పిలుచుకోవటం చాలా మొరటుగా అనిపిస్తుంది. హాస్యం కోసం ఆ రెండు పాత్రలను దర్శకుడు దిగజార్చారు. శ్రీనివాసరెడ్డి ఛాయాగ్రహణం హాస్య దృశ్యాలకు కొంత జీవంపోసింది. సంగీత దర్శకులు రాజ్‌— నాగేంద్ర పాటల్లోని ద్వంద్వార్థపు పదాలను పదేపదే జోరుగా వినిపించారు.

ఈ వారం.

(2 పేజీ కొరవ)

వ్యవహారాలను సీరియస్‌గా పట్టించుకోవలసిన అవసరం వచ్చింది. ఈ గండం నుంచి బంగారప్ప గట్టెక్కగల్గితే అదృష్టమే!

* * *

పంజాబ్ ఎన్నికలలో మాజీ పాటియాలా సంస్థానాధీశుడు అమరేంద్ర సింగ్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ప్రభుత్వంలో వుండనీ, ప్రతిపక్షంలో వుండనీ ప్రజా ప్రభుత్వ నిర్వహణలో ఆయన పాత్ర పంజాబ్ ప్రజల విశ్వాసాన్ని చూరగొనడంలో ఉపకరిస్తుంది. అమరేంద్రసింగ్‌ను ఎన్నికల లోకి దింపడం కేంద్రం సాధించిన విజయమే.

జనవాణి

(3 పేజీ కొరవ)

హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌ల వంటి ముఖ్యమైన రైళ్ళు వచ్చే సమయంలోనైనా ఒకటి రెండు బస్‌లను స్టేషన్ దగ్గరకు రప్పిస్తే సౌకర్యంగా వుంటుంది. కడప, ఒంగోలు వంటి చిన్న జోన్‌లలోని రైల్వేస్టేషన్ దగ్గర ఈ సౌకర్యం వున్నప్పుడు నెల్లూరుకు మాత్రం కల్పించలేరా? మున్సిపల్ కమీషనరు ఆర్‌టీసి గారు కలిసి ప్రయత్నిస్తే ఇది పెద్ద పని కాదు.

— చక్కిరాల శ్రీనివాసులు
నెల్లూరు

గూడూరు డి.ము. కోర్టులో

I A 776/91 OS 300/91

1. The Gudur Municipal vegetable Market Association rep by its president P. Kannaiah.
2. The Gudur Municipal Mutton and Fish Market rep by its president S.K. Masthan

పిటిషనర్లు వారులు

Vs

ఉప్పలపాటి సుబ్బారెడ్డి రెస్పాండెంటు

ప్రతి-వాది

పై నెంబరు లోని 2వ పిటిషనరు చేపల మార్కెట్టు అందరి వ్యాపారస్తుల తరఫున Representative Capacity మీద దావా దాఖలు చేసి యున్నందున యితర వ్యాపారస్తులకు ఏలాంటి ఆక్షేపణలున్న యెడల 12.3.92 ది ఉ. 10 గం. లకు పై కోర్టులో హాజరై తెలుపుకోవలసినది.

వాయిదా 12-3-92

కట్టాసుబ్బారెడ్డి
శిరసనం చంద్రమోహన్ రెడ్డి
పిటిషనర్ల అడ్వకేట్లు

ప్రాణదాత | ☆చిత్రసమీక్ష☆ | అప్పు ఎల అప్పారావు

అక్కినేని నటనే ఆయువు పట్టు

అనుగుణంగా ప్రకాశించే ధర్మస్వరూపమైన ఈ పాత్ర చిత్రం మొత్తానికి ప్రాణం. ఈ పాత్రలో అక్కినేని ప్రతి సన్నివేశాన్ని, ప్రతి మాటను, ప్రతి పాటను తన నటన ద్వారా, భావ ప్రకటన ద్వారా ఆపరేషన్ చేసి ప్రాణం దానం చేసి బ్రతికించారు. మానభంగానికి గురై ముఖం చూపలేక తనకు దూరంగా పారిపోయిన భార్యను తలచుకుంటూ ''ఆగిపో ఆగిపో జాలిలేని కాలమా గుండెలేని లోకమా''- అని తాగిన మత్తులో భగ్నహృదయంతో అర్ద్రంగా, భావగర్భితంగా పాడి, ఆవేదనా బంధాలను బ్రద్దలు కొట్టే సమర్థత తన కొక్కడికే స్వంతమని మరోసారి నిరూపించుకున్నారు అక్కినేని. అలాగే భార్య శవాన్ని దహనం చేస్తున్నప్పుడు ''ఆలుమగలు కలిసిన వేళ జరిగెను దహనం'' అని పాడినప్పుడు ఆవేదనతో దహిస్తున్న హృదయం చక్కగా బహిర్గతం చేశారు. వెన్నెలకంటి, సీతారామశాస్త్రి వ్రాసిన పాటలు అర్థవంతంగా కుదిరాయి.

''సీతారామయ్య గారి మనమరాలు'' చిత్రంలో వయసు మళ్ళిన సీతారామయ్య పాత్రలో తలకు విగ్గు పెట్టుకోకుండా స్వతహాగా, తలమీద వున్న కొద్దిపాటి వెంట్రుకలతో కనిపించాడు. ఇప్పుడు ప్రాణదాత చిత్రంలో డాక్టర్ చక్రవర్తి పాత్ర కోసం గడ్డం పెంచి, చిత్రం పూర్తయ్యే వరకు అలాగే వుంచి నటించారు. పలుచని తెల్ల గడ్డం వాళ్ళకు గానే వుంది. ఇది చెప్పటంలోని విశేషమేమిటంటే, సహజమైన నటన పై నంది అవార్డుల మొదలు ప్రతిష్ఠాత్మకమైన ఫాల్కే అవార్డులు, కళాప్రపూర్ణ, డాక్టర్, పద్మశ్రీ, పద్మభూషణ్ లాంటి అరుదైన బిరుదులు కోకొల్లలుగా బహు జనకీర్తిమంతుడైన అక్కినేని నాగేశ్వరరావును వరించి, ఆయన అభినయ కీర్తి కిరీటంలో కలికితురాయిలుగా నిలిచాయి.

నటసామ్రాజ్యంలో మకుటంలేని మహారాజుగా వెలుగొందుతున్న అక్కినేని నాగేశ్వరరావు ఈ అపూర్వ అవార్డులకు బిరుదులకు అన్ని విధాలా అర్హుడని ఇటీవలి ''సీతారామయ్యగారి మనమరాలు'' లాంటి చిత్రాలు కూడా సాక్ష్యంగా నిలిచాయి. తాజాగా వచ్చిన ''ప్రాణదాత'' చిత్రం మరో బలమైన సాక్ష్యం.

కాట్రగడ్డ ప్రసాద్, పి. బలరాం నిర్మాణ సారథ్యంలో, ఎ. మోహనగాంధీ దర్శకత్వంలో రూపొందిన ''ప్రాణదాత'' చిత్రంలో అక్కినేని డాక్టరు చక్రవర్తి పాత్రను పోషించారు. ఈ డాక్టరు ఆపరేషన్లు చేసి రోగి ప్రాణాలు కాపాడటంలో అసామాన్యుడు. అందుకే ఇతనికి ''ప్రాణదాత'' అని పేరొచ్చింది. ఆత్మీయతకు, ఆప్యాయతకు, త్యాగనిరతికి అక్కినేనికి వున్న అచంచల విశ్వాసం, ఆరాధన, కార్యదీక్షలో దాగివున్న ఔన్నత్యం తెలియపరచటమే అక్కినేని అపూర్వ అభినయమే అసలు ఆయువుపట్టు ఈ చిత్రానికి.

ప్రాణదాతగా పేరు పొందిన డాక్టర్ చక్రవర్తి కమల (లక్ష్మి) అనే భార్య వుంది. డాక్టర్ మీద ప్రతీకారతో ఒక దుష్టరాజకీయ నాయకుడు ఆమెను మానభంగం చేస్తాడు. భంగపోయిన ఆమె భర్తకు ముఖం చూపలేక దూరంగా పారిపోతుంది. విరహం మరిచి పోయేందుకు డాక్టర్ త్రాగి ఆ మత్తులో ఒక ప్రమాదానికి గురువుతాడు. తలకు తగిలిన గాయంతో జ్ఞాపకశక్తి పోతుంది. కొంత కాలానికి ఒక ఊళ్ళో నాటు డాక్టరుగా పేరు పొందుతాడు. అనుకోకుండా అక్కడ భార్యను చూస్తాడు. కాని గుర్తించలేదు. ఆమె గుర్తిస్తుంది. ఆ స్థితి భరించలేక బాధతో చనిపోతుంది. డాక్టర్ కు ఒక కూతురుంది (ఊర్మిళ). ఆ అమ్మాయిని ఒక అబ్బాయి ప్రేమిస్తాడు (హరీష్). ఈ ప్రేమ కథ అసలు కథకు

కొరవ 10 పేజీలో

గిద్దలూరు గోపాలరావు

స్త్రీలకు అపచారం!

సమాజం పట్ల సామాజిక సమస్యల పట్ల లేశమాత్రం అవగాహన లేని వారు దర్శకులుగా తయారై తమ సంకుచిత భావాలను తమ సినిమాలలో ఇరికించి తెలుగు సినిమా రంగాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. పోలీసు, న్యాయవాద వృత్తులను తెలుగు చిత్రాలలో ఎంత ఘోరంగా ఖూనీ చేస్తున్నదీ మనం చూస్తూనే వున్నాం. ఈ దగుల్బాజీ తనం తరుచూ స్త్రీల విషయంలోనూ నిరాక్షేపంగా తెలుగు చిత్రాలలో వెల్లడవుతున్నది. ఆ కోవకు చెందిందే అప్పుల అప్పారావు.

'భార్య' విషయానికొచ్చేసరికి ప్రతి సగటు మానవుడికీ స్త్రీ, ఒక వస్తువులాగానో, పెంపుడు జంతువులాగానో కన్పిస్తుంది. ఈ ఒక్క విషయంలో మాత్రం ఎప్పుడో చచ్చిన మనువును సమాధి నుంచి త్రవ్వి తీసుకొచ్చి తమ గుండెలలో ప్రతిష్ఠించుకుంటారు మగ పుంగవులు. ఆ నీచ సంస్కృతే ఈ దర్శకుడి నర నరంలోనూ జీర్ణించుకున్నట్లు వుంది. స్త్రీ విషయంలో మగవాడు ఏమి చేసినా ధర్మబద్ధము, న్యాయబద్ధము అన్నట్లు కథను చిత్రించి నడిపాడు.

ఈ చిత్ర కథ అతుకుల బొంతగాను, కథనం అర్థం పర్థం లేకుండాను సాగింది. అప్పారావు (రాజేంద్రప్రసాద్) కోతి చేష్టలు చేస్తూ,అప్పులు చేస్తూ తిరుగుతుంటాడు ఒక సందర్భంలో ఒక లేడీ పోలీస్ (శోభన) అప్పారావును చెంప దెబ్బ కొడుతుంది. ఆ తర్వాత ఒక జోస్యుడు (బ్రహ్మానందం) అప్పారావు పాదంలోని రేఖలు పరీక్షించి, మూడు చెంప దెబ్బలు కొట్టిన అమ్మాయి నిన్ను పెళ్ళాడుతుంది, ఆవల నువ్వు లక్షాధికారివవుతావు అని చెప్తాడు. నువ్వు పెళ్ళాడిన వెంటనే నీ భార్య చనిపోతుంది. అందువల్ల చావు బ్రతుకుల్లో వున్న అమ్మాయిని చూచి మొదట పెళ్ళి చేసుకొని ఆ దోష నివారణ తర్వాత నువ్వు ప్రేమించిన అమ్మాయిని చేసుకోమని మరో జోస్యుడు అప్పారావుకు చెప్తాడు. చావు బ్రతుకుల్లో వున్న అమ్మాయి కోసం వేట ప్రారంభిస్తాడు అప్పారావు. చివరకు క్యాన్సర్ తో రెండు రోజుల్లో చావనున్న బంగారిని (సింధుజ) వివాహమాడుతాడు. కాని అదంతా నాటకమని తర్వాత తెలుస్తుంది. కొంత గందరగోళం తర్వాత తను మొదట ప్రేమించిన ఆడపోలీసు తన మొదటి భార్య అక్క అని అప్పారావుకు తెలుస్తుంది. మొదటి భార్య అంగీకారంతో ఆడపోలీస్‌ను రెండో భార్యగా స్వీకరిస్తాడు

కొరవ 10 పేజీలో

9292

ఇది కారు నంబరు కాదు. సీక్రెట్ కోడ్ నంబరు కాదు. ఇంటి డోర్ నంబరుకాదు. రేషన్ కార్డు నంబరు కాదు. D.D. నంబరు కాదు. టెలిఫోన్ నంబరు కాదు. కొత్త రకం వరి వంగడం నంబరు కాదు. కాల్ గ్యాస్ నంబరు కాదు. బ్యాంక్ అకౌంట్ నంబరు లాంటిది అసలే కాదు.

దివిజ కవి ఎవరైనా భువికి దిగివస్తే గాని అభివర్ణించలేనంతటిమహా సంబరం జరగ బోతున్న మంగళ ప్రదమైన 'తేది'. ముఖ్యంగా, దేశం యావ త్తుకూ మన నెల్లూరు పేరు ఘనంగా పరిచయం కాబోతున్న కళ్యాణ ప్రదమైన 'తేది'

ఆ 'తేది' యే పైనున్న అంకె. ఆ అంకెకు లంకెకూడా అనుకోకుండా, అంత అందంగా అలంకారప్రాయంగా అమరడం కూడా అరుదైన అదృష్టం.

మాగుంట సుబ్బరామన్న కుమారుడు

చిరంజీవి "**విజయ్**" కు విజయాశీస్సులు

డా జె.పి. రెడ్డి

స్కిన్ స్పెషలిస్ట్, రాఘవా సినీ కాంప్లెక్స్ దగ్గర
పొగతోట, నెల్లూరు.



జననం :22.8.62
మరణం : 1.2.92

శ్రద్ధాంజలి

మా సోదరుడు

ఎద్దల సుధాకర రెడ్డి

(స్వర్గీయ ఎద్దల శంకరరెడ్డి గారి కుమారుడు)

1-2-92 తేది అకస్మాత్తుగా స్వర్గస్థులైనారు. వారి ఆత్మకు శాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

పెద్ద కర్మ

13-2-92 తేది గురువారం నెల్లూరు హరనాథపురంలోని మా స్వగృహమున జరుగును. బంధుమిత్రులు తెలియగోరుతాము.

ఎద్దల దిలీప్ రెడ్డి, సతీష్ రెడ్డి (చిట్టి)
వై. సురేంద్ర రెడ్డి, వెంకట రెడ్డి
బ్రహ్మానంద రెడ్డి, రామచంద్రా రెడ్డి